కరీంనగర్ వార్త
ఆదివారం 13, నవంబర్ 2022
16 పేజీలు



## గణపతి ఆలయంలో అభిషేకం

ధర్మపురి, ప్రభాతవార్త : సంకటహర చతుర్థి పర్వదినం సందర్భంగా శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన గణపతి దేవాలయంలో శనివారం గణపతి ఉపనిషత్తులతో అభిషేకం నిర్వహించారు.

9లో...





# మాయ మాటలు నమ్మొద్దు



2 లో..

- సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరించేది లేదు
- సింగరేణి మీ చేతిలో ఉండగా మీమెలా అమ్ముతాం
- భవిష్యత్తులోను ఆ ఆలోచన ఉండదు - కార్మికులు అధైర్యపడాల్సిన అవసరం లేదు
- అవినీతి పార్టీలను సహించే ప్రసక్తే లేదు -టీఆర్ఎస్ లక్ష్యంగా విమర్శలు
- రామగుండం సభలో ప్రధాని నరేంద్ర మోడీ
- రూ.10వేల కోట్ల వ్యయంతో రాష్ట్రంలో అభివృద్ధి పనులు ప్రారంభం

పెద్దపల్లి బ్యూరో / పెద్దపల్లి / గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి గనులను ప్రైవేటీకరించే ఉద్దేశ్యం కేంద్ర ప్రభుత్వానికి లేదని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ విషయంలో రాజకీయ పక్షాల రెచ్చగొట్టుడు ప్రచారాలను కార్మికులు నమ్మవద్దని పిలుపునిచ్చారు. రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్సిఎల్) కర్మాగారాన్ని శనివారం జాతికి అంకితం చేసిన సందర్భంగా రామగుండం ఎన్టీపీసీలోని మహాత్మ గాంధీ స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సింగరేణి సంస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి యాజమాన్యంతో నడుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వకు 51శాతం వాటా కలిగి ఉండగా కేంద్ర ప్రభుత్వం 49శాతం వాటాతోనే ఉందని ఆయన గుర్తు చేశారు. సింగరేణి యాజమాన్యం బాధ్యతలంతా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుండగా కేంద్రం ఎలా అమ్మడం సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. కొంత మంది హైదరాబాదీయులు కావాలని సింగరేణిపై అబద్ధ ప్రచారాలు చేస్తూ ప్రజలను కార్మికులను మభ్య పెడుతున్నారని, ప్రజలు అబద్ధపు ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అబద్ధ ప్రచారాలతోపాటు కార్మిక వర్గాన్ని రెచ్చ గొట్టే ప్రయత్నాలు, ప్రచారాలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.





## విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

- తల్లిదండ్రుల పట్ల ప్రేమతో మెలగాలి
- రాష్ట్ర ఎన్నికల కమీషనర్ పార్థసారథి



16 లో..

**ముథోల్,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఎన్నిక కమీషనర్ శనివారం బాసర ట్రిపుల్ ఐటీ పర్యటనలో భాగంగా ఐటీ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యానైపుణ్యం -భవిష్యత్ అనే అంశంపై పలు సూచనలు, సలహాలు చేశారు.

## ప్రధాని పర్యటనపై వెల్లువెత్తిన నిరసనలు

కొనసాగిన అక్రమ అరెస్ట్‌లు

**గోదావరిఖని, ప్రభాతవార్త**

భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆర్ఎఫ్‌సిఎల్ కర్మాగారం జాతికి అంకితం చేయడానికి వస్తున్న సందర్భంగా గోదావరిఖని ప్రాంతంలో తీవ్ర నిరసనలు వ్యక్తం అయ్యాయి. నరేంద్ర మోడీ పర్యటనను నిరసిస్తూ సింగరేణిలో ఐదు జాతీయ సంఘాలు గుర్తింపు సంఘం టిబిజికెఎస్ సహా విప్లవ కార్మిక సంఘాలు పౌర హక్కుల సంఘం నిరసనలు చేపట్టాయి.



2వ పేజీలో...





# మాయ మాటలు నమ్మొద్దు

మొదటి పేజీ తరువాయి...

బొగ్గు గనులను ప్రైవేటీకరించే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి లేదని, భవిష్యత్‌లో కూడా ఉండదని, కార్మికులు ధైర్యంగా ఉండాలని అన్నారు. బొగ్గు గనులను వేలం వేయాల్సి వస్తే పారదర్శకంగా ఆ ప్రక్రియ నడుస్తుందని ఆయన తెలిపారు. గతంలో బొగ్గు గనులను ప్రైవేట్‌కు వేలం వేస్తే లక్షలాది కోట్ల రూపాయల స్కాంలు జరిగాయని ఆయన గుర్తు చేశారు. దేశంలో ఉన్న ఎరువుల కొరతను తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ సొమ్మును దోచే ఎవరి పట్ల సహించమని ఆయన హెచ్చరించారు. దేశానికి ప్రధానమైన వ్యవసాయ రంగానికి యూరియా, ఎరువుల కొరత తీర్చేందుకు సర్కారు 2014లోనే అధికారంలోకి వచ్చాక ఆలోచించామని తెలిపారు. దేశంలో అప్పటికే మూత పడి ఉన్న ఐదు రాష్ట్రాల్లోని 5 పరిశ్రమలు సింధ్రీ, గోరఖ్‌పూర్, తాల్చేర్, బురానీ, రామగుండంలలో మూత పడి ఉన్న ఐదు కర్మాగారాలను దేశ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ, సాంకేతిక రంగాన్ని జోడించి యూరియా ఉత్పత్తిని సాధించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తుందని, అందులో భాగంగానే రామగుండంలోని ఎరువుల కర్మాగారం ఉత్పత్తి సాధిస్తుందని ఆయన అన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారాన్ని 6338 కోట్ల రూపాయల పెట్టుబడితో ఐదు సంస్థల భాగస్వామ్యంతో ఆర్‌ఎఫ్‌సిఎల్ నడుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇందులో 6338 కోట్ల రూపాయల వ్యయంతో ప్రారంభం అయిన ఈ కర్మాగారంలో ప్రతి ఏటా 12.7లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం గల రామగుండం కర్మాగారం పని చేస్తుందని తెలిపారు. ఇందులో కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరానికి 36వేల కోట్ల రూపాయల సబ్సిడీని ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వార్షిక ఉత్పత్తిలో 50శాతం తెలంగాణ రాష్ట్రానికే కేటాయిస్తుందని, తెలంగాణ రాష్ట్రానికి 18వేల కోట్ల రూపాయల ఎరువులకు సబ్సిడీ కేంద్రం అందజేస్తుందని చెప్పారు. ఇందులో ప్రతీ యూరియా బస్తా 1472 రూపాయల సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని ఆయన చెప్పారు. 2014కు ముందు దేశానికి దాదాపు 16 విదేశాల నుంచి యూరియాను దిగుమతి చేసుకునే పరిస్థితి ఉండేదని, 60లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేసేవారమని, అందుకు ఆర్థికంగా దేశం అధిక వ్యయం చేస్తుందని, స్వదేశంలోనే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ఎరువుల కర్మాగారాలను పెట్టాలన్న ప్రతిపాదనలను ప్రభుత్వం తీసుకుందని ఆయన తెలిపారు. ఈ కర్మాగారాలను నెలకొల్పడం వల్ల యూరియా కొరత తీరడంతోపాటు నిరుద్యోగ సమస్య కూడా తీరుతుందని, ప్రభుత్వం భావించినట్లు తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో భద్రాచలం-సత్తుపల్లి మధ్య రైల్వే లైన్‌ను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. 700 కోట్ల రూపాయల వ్యయంతో ఈ రైల్వే లైన్‌కు నిర్మాణ కోసం ఇప్పటికే కేటాయించినట్లు ఆయన తెలిపారు. అలాగే మూడు జాతీయ రహదారులు అయిన సిద్ధిపేట- ఎల్కతుర్తి, బోధన్- బాసర- బైంసా, సిర్వంచ- మహదేవ్‌పూర్- సిర్వంచ 2300 కోట్ల వ్యయంతో ఈ జాతీయ రహదారులు నిర్మించడానికి నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, రైతులు పాల్గొన్నారు. కాగా ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన నరేంద్ర మోడీతోపాటు గవర్నర్ తమిళి సై, ఎరువులు రసాయనాల శాఖ కేంద్ర సహాయశాఖ మంత్రి భగవాన్ కుభా, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తదితరులున్నారు. కార్యక్రమంలో బిజెపి జాతీయ నాయకులు, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి, మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, దళిత మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, దుగ్యాల ప్రదీప్ ప్రధానిని ఆహ్వానించారు.







# ప్రధాని పర్యటనపై వెల్లువెత్తిన నిరసనలు

మొదటి పేజీ తరువాయి...

ప్రధాని పర్యటనను శుక్రవారం నాడు బొగ్గు గనులపై కార్మికులకు నల్లబ్యాడ్జీలు ధరింపజేస్తూ నిరసన కార్యకర్తలు చేపట్టారు. సాయంత్రం సింగరేణి గుర్తింపు సంఘం టిబిజికెఎస్, జాతీయ సంఘాలైన ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్, విప్లవ కార్మిక సంఘాలు ఐఎఫ్‌టియు, ఎఐఎఫ్‌టియు, గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం, పౌర హక్కుల సంఘం ర్యాలీలు నిర్వహించాయి. ఈ నిరసనోద్యమాన్ని ఆపడానికి పోలీసులు కార్మికులను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, నూనె కొమురయ్య, వడ్డెపల్లి శంకర్, గంధ్ర దామోదర్ రావు, ఎట్టం క్రిష్ణ, పుట్ట రమేష్, ఎఐటియుసి (సిపిఐ) ప్రధాన కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, మడ్డి ఎల్లయ్య, మద్దెల దినేష్, కె.కనకరాజ్, గౌతం గోవర్ధన్, సిఐటియు అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, నాయకులు మెండే శ్రీనివాస్, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్, నాయకులు దావు రమేష్, తూడి రామస్వామి, ఎఐఎఫ్‌టియు నాయకులు ఐ.క్రిష్ణ, కె.విశ్వనాథ్, ఈ.నరేష్, రామన్న, పౌర హక్కుల సంఘం నాయకుడు మాదన కుమారస్వామి తదితరులు అరెస్టయిన వారిలో ఉన్నారు. పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని ఈ సందర్భంగా వారు ఖండించారు. ప్రజాస్వామ్యంలో కనీసం నిరసన వ్యక్తం చేసే స్వేచ్ఛ కూడా పోలీసులు చేతుల్లోకి తీసుకున్నారని అన్నారు.






## గంగాహారతి కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాల్గొన్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్లో వారణాసి కాశి పర్యటనలో భాగంగా శనివారం సాయంత్రం అత్యంత పవిత్రమైన ఘాట్‌లలో ఒకటైన దశశ్వమేధ్ ఘాట్‌లో నిర్వహించిన గంగాహారతిలో కుటుంబ సభ్యులతో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.



## మున్సిపల్ చైర్‌పర్సన్‌ను కలిసిన గౌపా నూతన కార్యవర్గ సభ్యులు



**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా (గొపా) గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు.మున్సిపల్ చైర్‌పర్సన్ గోపా నూతన కమిటీని అభినందిస్తూ శాలువాతో సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా గోపా అధ్యక్షుడు దుర్గపు రవీంధర్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్యగౌడ్,కోశాధికారి గుర్రం సత్యనారాయణగౌడ్,ఉపాధ్యాక్షులు దుర్గపు శ్రీనివాస్‌గౌడ్,బాలసాని సత్తయ్యగౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కొత్తకొండ ధీరజ్‌గౌడ్,గొల్లపల్లి రాజుగౌడ్,సంయుక్త కార్యదర్శి,కార్యవర్గ సభ్యులు,నేరెళ్ల కిరణ్‌గౌడ్,బుర్ర శేఖర్‌గౌడ్,ఎనగంటి సతీష్‌గౌడ్,కైరి అజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త:** జగిత్యాల అర్బన్ మండల మోతె గ్రామానికి చెందిన నామ లక్ష్మణ్‌రావు గుండె పోటుతో మరణించగా వారి కుటంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట జెడ్పిటిసి మహేష్,సర్పంచ్ స్వప్న రాజేశ్వర్‌రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు శేఖర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ముత్తు,ఉప సర్పంచ్ వెంకటేష్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీరామ్‌బిక్షపతి,నాయకులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ టిడిపి నాయకుల సంబురాలు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహశీల్ చౌరాస్తాలో టిటిడిపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా కాసాని జ్ఞానేశ్వర్ పదవీబాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం టిటిడిపి సీనియర్ నాయకులు అక్కినపల్లి కాశినాథం అధ్వర్యంలో కేక్‌కట్ చేసి, స్వీట్లు పంచి సంభరాలు చేసుకున్నారు.నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణాలో మల్లి టిడిపి కి పూర్వభవం తీసుకు వస్తామని, సీఎం కేసిఆర్ నిరంకుస పాలనను ఎండగడుతామని పెర్కొన్నారు. టిటిడిపి కార్యకర్తలు సైనికులవలే పనిచేసి వచ్చే ఎన్నికలలో టిటిడిపి సత్తఎమిటో చూపెట్టాలని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడిసి సీనియర్ నాయకులు ఓరుగంటి భార్గవరాం, గాజుల నాగరాజు, కొండ శ్రీధర్, విజయ్ కుమార్, మగ్గిడి గంగాధర్, నక్క లక్ష్మణ్, రవిందర్, బాలకృష్ట, మల్లికార్జున్, ఎండి సమీయొద్దిన్, హరిష్, ఎండి కుర్షిద్ ఆలీ, ప్రసాద్ రావు, నర్సయ్య, వెంకటేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం తరలివెళ్ళిన బిజెపి నాయకులు



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

రామగుండంలో జరిగే ప్రధాని మోదీ పర్యటనలో పాల్గొనడానికి బీజేపీ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి జి.మోహన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపితో కలిసి ముస్తాబాద్ మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి కోల కృష్ణగౌడ్ మాట్లాడుతూ 1999వ సంవత్సరంలో మూతపడిన ఎరువుల ఫ్యాక్టరీని ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా 2015లో పునరుద్ధరణ పనులను ప్రారంభించి 2021 ఫిబ్రవరి 28లో పూర్తిచేసి దాదాపు 23 సంవత్సరాల తర్వాత 6120 కోట్ల రూపాయల ఖర్చుతో పునరుద్ధరించి, దేశానికి, జాతికి అంకితం ఇవ్వడానికి రామగుండం విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఘన స్వాగతం పలకడానికి అలాగే బహిరంగ సభలో పాల్గొనడానికి తరలివెళ్ళడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ఎరువుల ఫ్యాక్టరీ వల్ల మన తెలంగాణ ప్రజలకు రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని దాదాపు 5000 మందికి ఉద్యోగాలు లభిస్తాయని, ప్రతి సంవత్సరం ఉత్పత్తి అయ్యే 12.5 లోల మెట్రిక్ టన్నుల ఎరువులలో సగం మన తెలంగాణకే దక్కుతుండడం శుభపరిణామం అని అన్నారు. 3700 రూపాయలు గల యూరియా బస్తా 94 శాతం సబ్సిడీతో 200కే లభిస్తుంది. అలాగే 1000 కోట్లతో భద్రాచలం రోడ్డు, సత్తుపల్లి రైలుమార్గం జాతికి అంకితం చేయటం, 2200 కోట్లతో రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయటం గొప్ప పరిణామం అన్నారు. మోదీ తెలంగాణకు ఇంత మంచి పనులు చేప డుతుంటే, తెలంగాణకు వస్తున్న భారత ప్రధాని మోదీకి స్వాగతం పలికి తెలంగాణకు కావలసిన నిధులు, అవసరాల గూర్చి ప్రధానికి తెలియజేసే అవకాశం ఉన్నా అవేమీ తనకు పట్టనట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీకి వెళ్ళటం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వరి వెంకటేష్, దళితమోర్చా మండల అధ్యక్షులు కేసుగాని తిరుపతి, మండల ఉపాధ్యక్షులు ఆది శేఖర్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కిట్టు, పోతుగల్ గ్రామ బిజెపి నాయకులు కొడిముంజ శ్రీనివాస్, పోతుగల్ గ్రామ బూత్ అధ్యక్షులు వంగపెల్లి హరీష్ పాల్గొనగా మండలంలోని బీజేపీ, బీజేవైయం, నాయకులు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మోదీ పర్యటనకు తరలివెళ్లారు.

## కొండగట్టులో భక్తురాలి బ్యాగు అప్పగింత

**మల్యాల, ప్రభాత వార్త:**




జగిత్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలో శనివారం ఓ భక్తురాలు పోగొట్టుకున్న చేతి బ్యాగును అక్కడే విధులు నిర్వహిస్తున్న మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ అప్పగించారు. కరీంనగర్‌కు చెందిన కటకం అమృత అనే భక్తురాలు తమ కుటుంబ సభ్యులతో కలిసి కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంకు వచ్చింది. ఈ క్రమంలో ఆమె వెంట తెచ్చుకున్న చేతి బ్యాగు ఎక్కడో పోగొట్టుకుంది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు ఆలయ అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్‌కు సమాచారం అందించారు. దీంతో ఆయన వెంటనే స్పందించి తమ సిబ్బందితో కలిసి గాలించి బ్యాగను స్వాధీనం చేసుకున్నారు. అందులో రూ. 5480 కూడా ఉండగా, సదురు భక్తురాలు అమృతకు ఇచ్చిన సమాచారం మేరకు విచారణ జరిపిన అనంతరం అట్టి బ్యాగును అందజేసినట్లు ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## నవంబర్ 21న ముదిరాజ్ మహాసభ
## గోడ పత్రికను ఆవిష్కరించిన పింగిళి రమేష్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవం అలాగే తెలంగాణ ముదిరాజ్ మహా సభ దినోత్సవ వేడుకలు నవంబర్ 21న ఘనంగా నిర్వహించాలని గోడ పత్రికను కరీంనగర్ కెడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్ శనివారం ఆవిష్కరించారు. జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో మత్స్య పారిశ్రామిక జమ్మికుంట పట్టణ అధ్యక్షులు బొల్ల సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవం అలాగే తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం ఒకే రోజు రావడం ఆ రోజును ముదిరాజ్ ముద్దుబిడ్డలు అందరూ కూడా ఘనంగా నిర్వహించుకుని ఒక వేడుకలా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బోళ్ళ సుధాకర్, కార్యదర్శి కంకణాల బిక్షపతి, ఉపాధ్యక్షులు నిదురు మల్లిఖార్జున్, డైరెక్టర్లు బోల స్వామి, నిదుర రాజు, మాచనపల్లి మత్స్య శాఖ అధ్యక్షులు వీర్ల సతీష్, నాయకులు బోళ్ళ హరీష్, బైరవేణి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో అక్రమ
## నిర్మాణాలు తొలగింపు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:**



జగిత్యాల పట్టణంలో లడ్డు ఖాజా చౌరస్తా వద్ద భవన నిర్మాణ అనుమతులు పొందకుండా నిర్మించిన కట్టడమును శనివారం ఎన్ఫోర్స్ మెంట్‌టీం ద్వారా తొలగించడం జరిగింది.కావున పట్టణ ప్రజలు మీరు పొందిన అనుమతి ప్రకారం సెట్‌బ్యాంక్‌లు పాటించుకుంటూ భవన నిర్మాణములు చేపట్టగలరు.అదనపు నిర్మాణాలు చేపట్టకూడదు.పురపాలక సంఘం అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదు.ఒక వేళమీరు పురపాలక సంఘం అనుమతి పొందకుండా భవన నిర్మాణాలు చేపట్టిన యెడల,పొందిన అనుమతికి విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన యెడల ఎన్ఫోర్స్ మెంట్‌టీం ద్వారా అట్టి కట్టడములను కూల్చివేయడం జరుగును.

## ఓసిపి 3ని సందర్శించిన
## డైరెక్టర్ ఓపి అండ్ పా

**మైటెంక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



సింగరేణి ఓసిపి 3 ప్రాజెక్ట్‌ను శనివారం డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎస్.చంద్రశేఖర్ సందర్శించారు. ముందుగా ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో బొగ్గు ఉత్పత్తి పనులకు సంబంధించి సర్వే మ్యాప్ ద్వారా పరిశీలించి ఈ ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్న క్రమంలో బొగ్గు వినియోదారుల నుంచి డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఉత్పత్తిని పెంచే విధంగా తీసుకునే చర్యలపై అధికారులతో చర్చించి వారికి తగు సూచనలు చేశారు. అనంతరం బేస్ వర్క్ సాప్ సెక్షన్‌ను కృషి భవన్‌కు మార్చుతున్న క్రమంలో షిఫ్టింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని సివిల్ అధికారులను ఆదేశించారు.వారి వెంట ఏరియా జిఎం ఎ.మనోహర్, ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, ప్రాజెక ్ట ఇంజనీర్ దుర్గా ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, బేస్ వర్క్‌షాప్ ఇన్‌ఛార్జి రామక్రిష్ణ, సర్వే అధికారి నర్సింగ రావు, ఓసిపి 3 స్టోర్స్ డిజిఎం హరినారాయణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, ఓసిపి 3 అధికారులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## గ్రామ పంచాయితీ భూమి కబ్జా

**రామగిరి, నవంబర్12, ప్రభాతవార్త**

మండలంలోని నాగేపల్లి గ్రామా పంచాయితీ పరిధిలోని భూమి కబ్జాచేసి అక్రమంగా బ్రిక్స్ ఏర్పాటు చేశారని గ్రామ సర్పంచ్‌తో పాటు పాలకవర్గం నుంచి ఆరోపణలు వస్తున్నాయి. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామా పంచాయితీ పరిధిలోని భూమిని ఓ వ్యక్తి తన సొంత వ్యాపారం కోసం కబ్జా చేసి అక్రమంగా అనర్హతల కాగితాలతో విధ్యుత్ అధికారులకు లంచమిచ్చి ట్రాన్స్‌ఫర్మర్‌ను పొందారని, అదే విధంగా విధ్యుత్ ట్రాన్స్‌ఫర్మర్‌ను ఏర్పాటు చేసి వ్యపారం చేస్తున్నడని ఆరోపిస్తున్నారు. దీనిపై గతంలోనే మండలంలోని విధ్యుత్ శాఖ అధికారికి ఫీర్యాధు చేసినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని గ్రామ పాలకవర్గం నుంచి ఆరోపణలు వస్తున్నాయి. అయితే ఈ విధ్యుత్ ట్రాన్స్‌ఫర్మర్ (మిని) అనుమతులకు సంబంధించి మండలం శాఖ అధికారుల నుంచి కాకుండా జిల్లా నుంచి టీఎస్ ఐ పాస్ (ప్రత్యేక పథకం) నుంచి అనుమతులు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకొని నిజా నిర్ధాణ చేస్తారో వేచి చూడాలి.

## రైతుల అభివృద్ధికే ప్రభుత్వం కృషి
### ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి

**పెగడపల్లి - ప్రభాతవార్త :**



రైతుల అభివృద్ధికే ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి అన్నారు. మండలంలోని మద్దులపల్లి గ్రామంలో ఐకెపీ అధ్వర్యంలో శనివారం వరి ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. దళారులు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం అనూష, ఎంపిటిసీ సభ్యులు గుర్రం స్వాతి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, నాయకులు చీరంజీవి నాయక్, ఐకెపీ ఎపీయం సమత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్ఆర్‌పిఎస్ నాయకుల
## ముందస్తు అరెస్ట్

**ప్రభాతవార్త, ఇల్లందకుంట :**

దేశ ప్రధాని నరేంద్రమోడీ శనివారం రామగుండం ఎరువుల ఫాక్టరీని



ప్రారంభించడానికి వస్తున్న నేపథ్యంలో వారిని ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు అడ్డుకుంటారనే ముందస్తు సమాచారంతో ఇల్లందకుంట మండలంలోని ఎమ్ఆర్‌పిఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తీసుకువచ్చినట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. వీరిలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకుడు పొడేటి వేణు, ఎమ్ఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు ఇంజం వెంకటస్వామి, మారేపల్లి సుజన్ తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో కోతుల బెడద
### - పంటచేనులపై దాడి

**చందుర్తి, ప్రభాతవార్త :**

గ్రామాల్లో కోతుల బెడద తీవ్రమైంది. అటవీ ప్రాంతంలో ఉన్న కోతులు గ్రామాలవైపు పరిగెత్తుతున్నాయి. ఇళ్లపై దాడిచేసి పెంకుటిల్లను పీకేస్తున్నాయి. ఇంట్లోకి చొరబడి వస్తువులను చిందరవందరం చేస్తున్నాయి. అలాగే ఊరి సమీపంలో ఉన్న పంట చేనులపై దాడులు చేస్తూ పత్తి ఇతర పంటలను ధ్వంసం చేస్తున్నాయి. దీంతో గ్రామాల్లోని ఇంటి యజమానులు, రైతులు ఆందోళన చెందుతున్నారు. కోతుల బెడద నుండి రక్షించుటకు గ్రామపంచాయతీ వారు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అక్రమ అరెస్టులతో, నిరంకుశ విధానాలతో ప్రజా పోరాటాలను ఆపలేరు



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

సిపిఎం, ఎమ్మార్పీఎస్ నాయకులను శుక్రవారం అర్ధరాత్రి నుండి అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారని అక్రమ అరెస్టులతో ప్రజా పోరాటాలను ఆపలేరని సిపిఎం జోన్ కమిటి కార్యదర్శి శీలం అశోక్, పట్టణ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... జాతీయ వాదం, దేశ భక్తి ముసుగులో అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్ని ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పుతూ ఎప్పుడో అయిన పెళ్ళికి ఇప్పుడు భాజా కొట్టినట్లు ఆర్ఎఫ్‌సిఎల్ ని ఈరోజు జాతికి అంకితం చేస్తున్నానని బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోదీ చెప్పడం సిగ్గుచేటు అయిన విషయం అని అన్నారు. 1970లోనే శంఖుస్థాపన ఆర్ఎఫ్‌సిఎల్ అప్పటి కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి దీనిని ప్రారంభించారని, బిజెపిపార్టీకి గాని ప్రభుత్వానికి గానీ, ఎలాంటి సంబంధం లేదని, 52సంవత్సరాల చరిత్ర ఉన్న ఆర్ఎఫ్‌సిఎల్ ని ఆ చరిత్రను కనుమరుగు చేసేందుకే బిజెపి నాయకులు కొత్త నాటకం ఆడుతున్నారని, గత సంవత్సరం క్రితమే ఉత్పత్తి ప్రారంభమైన సంస్థను ఇప్పుడు ప్రారంభించి జాతికి అంకితం చేయడం అంటూ అసత్య ప్రచారం చేస్తుందన్నారు. బిజెపి మునుగోడులో ఓడి పోయి నందుకే తన గ్రాఫ్ ఎక్కడ తగ్గి పోతుందో తెలంగాణలో అని అబద్ధాల డ్రామాలు మొదలు పెట్టారన్నారు. మోడీ గోబ్యాక్ అన్న దానిని జీర్ణించుకోలేక, ఉద్యమకారులను ప్రశ్నించే గొంతులను అణచివేస్తూ నిర్బం దాలను కొనసాగిస్తుందన్నారని పేర్కొ న్నారు. 2024లో మోడీ పతనం తప్పదని ఉత్తరాదిలో తన హవా తగ్గిపోయిందని అందుకే దక్షిణాది రాష్ట్రాలపై దృష్టి కేంద్రీకరించిందని పోరాటాల తెలంగాణ గడ్డపై మతోన్మాద కాషాయ పార్టీకి స్థానం లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర ఆది, సీనియర్ నాయకులు రేణిగుంట సాగర్, దొడ్డ అనిల్, వాసాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూర్‌లో ఐకెపి
# కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**



మండలంలోని కల్లూర్ గ్రామంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ వనతడుపుల అంజయ్య అధ్వర్యంలోఎంపీపీ తోట నారాయణ,జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంట్రావ్‌లు శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలని అన్నారు. రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రతి పంటకు గిట్టుబాటు ధరనే కాకుండ అన్ని విధాలుగా రైతులను అదు కుం టుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాకేష్,ఎంపీటీసీ లతరమేష్, వార్డుసభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్ట్‌లు దుర్మార్గమైన చర్య

### - టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



నరేంద్ర మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ వెళ్తున్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్యని ఆరీ జ 2 టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ ప్రారంభోత్సవానికి వచ్చిన మోడీ రాష్ట్ర ప్రజలకు, రామగుండంలో ఉన్న సింగరేణి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేశారని అన్నారు. సింగరేణి కార్మికులకు వేజ్‌బోర్డు సమయం ముగిసి 17 నెలలు కావస్తున్న ఇప్పటి వరకు ఎలాంటి న్యాయమైన ప్రకటన లేకుండా కాలయాపన చేస్తూ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఎఫ్‌సిఐ ముసుగోల రామగుండంకు వస్తున్న ప్రధాని మోడీ ఇక్కడున్న ప్రజలకు, కార్మికులకు ఏం న్యాయం చేశారో చెప్పాలని అన్నారు. అరెస్టయిన వారిలో నాయకులు బేతి చంద్రయ్య, ఆకుల రాజిరెడ్డి, మల్లికార్జున్, శ్రీకాంత్, లక్ష్మయ్య తదితరులున్నారు.

# స్వర్ణకారుల వృత్తిని పరిరక్షించాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



గత 13రోజుల నుండి తమ వృత్తికి రక్షణ కల్పించాలని కోరుతూ రిలే నిరాహార దీక్ష చేపడుతున్న ప్రభుత్వానికి, అధికారులకు కనికరం లేదని స్వర్ణకార సంఘ అధ్యక్షులు ఇందూరి ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో కార్పోరేట్ స్థాయిలో జ్యువెల్లరీ వర్క్ దుకాణంపై పట్టణ స్వర్ణకార, వ్యాపార, యువజన సంఘాల కార్మిక సభ్యుల దీక్షకు మద్దతుగా కామారెడ్డి స్వర్ణకార సంఘ సభ్యులు మద్దతు తెలిపారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్వర్ణకారులను కాపాడాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమలో కామారెడ్డి సంఘ అధ్యక్ష, కార్యదర్శులు చిలుమల చక్రం, గవ్వలపెల్లి శ్రీనివాసచారి, కోశాధికారి బ్రహ్మాచారి, గౌరవాధ్యక్షుడు భ్రమ్మం, ప్రభాకర్, విష్ణుకుమార్, శ్రీధరచారి, రమణ, చంద్రమోహన్, విశ్వరూపం, నాగరాజు, సాగర్, రవి, మహేష్, శ్రీనివాస్, ఈశ్వర్, కేశవ్, చంద్రశేఖర్, రమేష్, సుదర్శన్, కృష్ణమూర్తి, స్థానిక నాయకులు బెజ్జారపు చందు, శ్రీనివాస్, రమేష్, కరుణాకర్, రాజు, నరేష్, విద్యాసాగర్, గోవర్ధన్, నాగరాజు, శ్రీకాంత్, హరీష్, రమేష్, దీపు, వేణు, మనోహర్, ప్రశాంత్, ఉదయ్, మారుతి, గజేందర్, ఆనంద్, మోహన్, భాస్కర్‌చారి, మహేష్, విజయ్, లవణ్, సురేష్ పాల్గొన్నారు.

# క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లను క్రమబద్ధీకరించాలి

**రాయికల్, ప్రభాతవార్త**

క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్లస్టర్ రిసోర్స్ పర న్‌లను క్రమబద్ధీకరిస్తూ, టైం పే స్కేల్ ఇవ్వాలని కోరుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్స్‌లో ఎమె ల్సే కూర రాఘోత్తంరెడ్డికి పీఆర్టీయూ అధ్యక్షులు పింగళి శ్రీపాల్‌రెడ్డి, తెలంగాణ క్లస్టర్స్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా కార్యదర్శి కుడుకుల రవీందర్‌లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్షలో 12సంవత్సరాలుగా విద్యావ్యవస్థలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం కోసం కావాల్సిన మౌళిక వసతుల కల్పనలో భాగమైన పాఠ్యపుస్తకాల పంపిణీ, ఏకరూప దుస్తువుల పంపిణీ, మధ్యాహ్న భోజన నిర్వాహణ సమగ్ర శిక్ష తరుపున నిర్వహించే కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించే విధంగా చూస్తున్న రిసోర్స్ పర్సన్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కములాకర్‌రావు, అమర్‌నాథ్, ఆనంద్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కోరుట్ల వార్త

# ఆయిల్ పామ్ పంటపై రైతులకు అవగహన సదస్సు

**పెగడపల్లి - ప్రభాతవార్త :**



మండలంలోని ల్యాగలమర్రి గ్రామములో శనివారం వ్యవసాయ అధికారులు అయిల్ పామ్ పంటపై రైతులకు అవగహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఆయిల్‌పామ్ పంట సాగు చేస్తే ప్రభుత్వం ద్వారా వచ్చే సబ్సిడి వివరాలు పంట ద్వారా వచ్చే లాభాలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ పంట అవగహన అధికారి అనీల్, వ్యవసాయ అధికారులు అశోక్, నవీన్, ప్రజా ప్రతినిధులు ఉమ్మెంతుల భాస్కర్ రెడ్డి, లింగారెడ్డి, ఉప సర్పంచ్ రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విభజన హామి చట్టాలను అమలు
# చేయని మోడిని ఎవరు నమ్మరు

### అక్రమ ఆరెస్ట్‌లను ఉద్యమాన్ని ఆపలేరు
### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి భూమేశ్వర్

**పెగడపల్లి - ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రజలను మోసం చేసిన మోడీ తెలంగాణకు వచ్చి ఏం చేస్తారని సిపిఐ జగిత్యాల జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ అన్నారు. అర్ధరాత్రి పోలీసులచే అరెస్టులు చేయించటం సోషనీయమని అరెస్ట్‌లతో ఉద్యమాలను ఆపలేరన్నారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీ చట్టాలను వెంటనే ఆమలు చేయాలని కోరారు. రామగుండం ఎరువుల కార్మగారాన్ని ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రధాన మంత్రి మోడి తెలంగాణలో మూసి వేయబడిన పరిశ్రమలన్ని వెంటనే తెరిపించాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాలు చేస్తామన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన
# విద్యార్థినికీ అభినందన

**కోరుట్ల, ప్రభాతవార్త**



తల్లిదండ్రుల ప్రోత్సాహం, పట్టుదల, పేద ప్రజలను ఆదుకోవాలన్న సకల్పంతో చదివిన పాసికంటి సంతోష్ణ అనే యువతి ఎంబీబీఎస్, ఎండి పిల్లల వైద్యరాలు కాటూరి మెడికల్ కళాశాల గుంటూర్‌లో ఉచితంగా సీటు సంపాదించినందుకు గానూ స్తానిక పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. విద్యార్థులు మంచి నడవడిక, చదువుపై శ్రద్ధ పెట్టి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రుల పేర్లను నిలబెట్టాలని కోరుతున్నామని సంఘ సభ్లుఉ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలీ సంఘ అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, పద్మశాలీ సంఘ అధ్యక్షుడు జక్కుల ప్రసాద్, నాయకులు రాడం అశోక్, రాజగంగాధర్, నారాయణ, రమేష్, నవీన్, వినయ్, ప్రేమ్, శ్రీనివాస్, మనోజ్, లక్ష్మీపతి, శ్రీహరి, రాజేశ్వర్ తదితరులున్నారు.

జగిత్యాల వార్త

## ఎస్టేట్స్ మేనేజర్ హీర్యాకు ఘన సన్మానం

<u>రామగిరి, నవంబర్12, ప్రభాతవార్త</u>



మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో ఎస్టేట్స్ మేనేజర్గా విధులు నిర్వహించి ఇటీవలే కార్పొరేట్‌కు బదిలీ అయిన తేజవత్తు హీర్యాకు సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బానోతు కర్ణ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వివరాల్లోకి వెళ్ళితే శుక్రవారం రాత్రి రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో ఎస్టేట్స్ మేనేజర్గా తేజవత్తు హీర్యా తన వృత్తిని అంకిత భావంతో నిర్వహించారని కర్ణ నాయక్ అన్నారు. దానికి నిదర్శనమే ఏరియాలోని ఓసిపి2 విస్తరణకు గ్రామాల సేకరణను త్వరగా పూర్తి చేసి గని ఉత్పత్తిలో ముందుకు వెళ్లడమని ఆయన అన్నారు. అదే విధంగా సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సీనియర్ ఉపాధ్యక్షులుగా హీర్యా అనేక సమస్యలను తన వంతుగా పరిష్కారిచడంలో ప్రత్యేక ముద్రను వేసుకున్నారని అన్నారు. కార్పొరేట్‌లో కూడా తనదైన ముద్రను వేసుకొని సంస్థ అభివృద్ధిలో అంకిత భావంతో ముందుకెళ్లాలన్నారు. అదే విధంగా సింగరేణి గిరిజన ఉద్యోగుల సమస్యలను అనునిత్యం పరిష్కారించడంలో ముందుడాలన్నారు. ఈ ఘన సన్మానం కార్యక్రమంలో రామగుండం డివిజన్‌లోని గిరిజన ఉద్యోగులు నాయకులు బానోతు సైదులు, దూప్ సింగ్, లచ్చు, కుంసూత్, కృష్ణ, మాలోత్ మాణిక్ రామ్, బానోతు రాజు, బోడ మంగిలాల్, గూగులోతు శివ, బానోతు కార్తీక్, బన్సీలాల్, రమేష్, తదితరులు అధిక సంఖ్యాలో పాల్గోని ఘనంగా సన్మానించి పృషా గుచ్ఛాలతో పాటు పూల మొక్కలను బహుమానంతో సన్మానించారు.

## మేనిఫెస్టోలతో బ్రతుకులు మారవు

### - ప్రజల కోసం పనిచేసే నాయకుడు కావాలి

### - కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పూదరి రేణుక

<u>జమ్మికుంట, ప్రభాత వార్త:</u>



మేనిఫెస్టోలతో పేద ప్రజల బ్రతుకులు మారవని ప్రజల కోసం పనిచేసే నాయకుడు కావాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ అన్నారు. విద్య, ఉద్యోగం, ఉపాధీ కల్పన మాత్రమే యువత కోరుకునేదని, ఉచిత పథకాలు, చెత్తబుట్టలో వేసే పేపర్ లెక్కలు కాదన్నారు. యువకుల భవిష్యత్తుకు హామీ ఇవ్వలేదని ప్రభుత్వ పథకాలు వ్యర్థం అని పేర్కొన్నారు. అమలు కానీ మేనిఫెస్టోలు కాదు ప్రజలకు కావలసిందని ప్రజల కోసం నిలబడే నాయకుడు కావాలన్నారు.

## రైతు సమస్యలపై ఎప్పటికి పోరాటం ఆగదు

### - జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ చైర్మెన్ పులి ఆంజనేయులు గౌడ్

<u>రామడుగు ప్రభాతవార్త:</u>

గత నాలుగు సంవత్సరాల క్రితం రామడుగు మండల కేంద్రంలో చిప్పకుర్తి, రామచంద్రపూర్ గ్రామాల రైతుల సాగునీటి సమస్యపై చిప్పకుర్తి చెరువుకి తూము ఏర్పాటు చేయాలని కోరుతూ రైతులతోకలిసి ప్రజాస్వామ్య పద్దతిలో నిరసన కార్యక్రమం చేస్తే అప్పటిప్రభుత్వం తమపై కక్ష పూరితంగా కేసులు నమోదు చేసిందని పులి ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. రైతు సమస్యలపై తమ గ్రామాల తరుఫున ఎప్పటికి పోరాటం చేస్తామని అన్నారు. అధికార పార్టీ నేతలు పోలీసు అధికారులపై ఒత్తిడి చేసి కేసులు పెట్టి గత నాలుగు సంవత్సరాలుగా కోర్టుల చుట్టూ తిరిగితే జిల్లా కోర్టులో జడ్జి ముందు తమందరం అనాడు జరిగిన విషయం వారి దృష్టికి తీసుకెళ్లమని దింతో లోకాదాలత్‌లో వాదనలు జరిపిన అనంతరం కేసు కొట్టివేశారని వివరించారు.

### ఎబిఆర్ఎస్ఎం జాతీయ మహాసభల్లో పాల్గొన్న

## తెలంగాణ ఉపాధ్యాయ సంఘ నాయకులు

<u>జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:</u>



బెంగుళూర్‌లో జరిగిన అఖిల్ భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ 8వ జాతీయ సమావేశంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు అయిల్నేని నరేంధర్‌రావు, వోడ్నాల రాజశేఖర్,ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్, వీరమల్ల వెంకటరమణరావు,బోనగిరి దేవయ్య, బొయి నపల్లి ప్రసాదరావు పాల్గొన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా,కర్ణాటక ముఖ్య మంత్రి బసవరాజు బొమ్మై పాల్గొన్నారు. విద్యారంగ,ఉపాధ్యాయ,అధ్యాపక సమస్యలను ఎబిఆర్ఎస్ఎం జాతీయ బాధ్యులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ ప్రధాన సమస్యలు అయినటువంటి ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ లేకపోవడం వల్ల విద్యావ్యవస్థకు జరుగుతున్నటువంటి నష్టాలను ఉపాధ్యయుల, అధ్యా పకుల బదిలీలు,ప్రమోషన్స్ లేకా జరుగు తున్న నష్టాల గురించి,జాతీయ విద్యా విధానం 2020 గురించి,ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్‌జిటి ఉపాధ్యా యులకు, అధ్యాప కులకు ఓటు హక్కు గురించి, పాఠశాలలో,కళాశాలలో ఉన్నటు వంటి ప్రధాన సమస్యలు స్కావెంజర్‌లు అదే విధంగా మౌలిక వసతుల గురించి, అదే విధంగా పాఠశాలలలో 2014 సంవత్సరం నుంచి రిక్రూట్ మెంట్ లేక వ్యవస్థకు జరుగుతున్న టువంటి నష్టాల గురించి, అదేవిధంగా పాఠశాలకు అంది స్తున్న మధ్యాహ్న భోజన పథకంలో మెనూ మార్పుల గురించి ఎబిఆర్ఎస్ఎం జాతీయ బాధ్యులకు సమస్యలను వివరిస్తూ తెలంగాణ ప్రాంతం నుంచి నివేదికను సమర్పించడం జరిగింది.

### శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో

## కొనసాగుతున్న సుదర్శన యాగం

<u>జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:</u>



జగిత్యాల పట్టణంలోని శ్రీవేణుగోపాల స్వామి దేవాలయంలో ఏకదశాహ్నిక ఏక కుండాత్మక శ్రీలక్ష్మి నారాయణ సుదర్శన యాగం 3 రోజులుగా కొనసాగుతుంది.శనివారం నంబి నృసింహచార్యులు వారి ఆధ్వర్యంలో లోక కళ్యాణార్ధముకై అంగరంగ వైభవంగా ఆలయ యాగ శాలలో సుదర్శన యాగాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం వారం రోజుల పాటు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నాం 2 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు వేద మంత్రోచ్ఛరణలతో దేవాలయంలో కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు ఆలయ నిర్వహాకులు పేర్కొన్నారు. యాగం తిలకించేందుకు వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో నంబి విజయ పార్థసారథి,నంబి రాంగోపాల చార్యులు,నంబి మధుసూదన చార్యులు,నంబి విష్ణుస్వామి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల అరెస్ట్

<u>కమాన్‌పూర్, ప్రభాతవార్త.</u>



దేశ ప్రధాని మోడీ రామగుండం పర్యటన సందర్భంగా కమాన్‌పూర్ కాంగ్రెస్ నాయకులను శనివారం పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడు వైనాల రాజు, మండల నాయకులు రంగు సత్యనారాయణ, చొప్పరి తిరుపతి, అడువాల చంద్రయ్య, కుక్క రవి, మల్యాల తిరుపతి, చాట్ల రాయమల్లు ఉన్నారు.

### ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని

## ప్రారంభించిన ఎమ్మెల్యే దాసరి

<u>ఓదెల, ప్రభాత వార్త:</u>



ఓదెల మండలం కనగర్తి గ్రామంలో శనివారం ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహార్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామంలోని రైతులకు అందుబాటులో ఉండటానికి ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని స్థాపించినటువంటి రాకేష్‌ను అభినందిస్తూ కనగర్తి గ్రామ ప్రజలకు నాణ్యమైన విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులు సబ్సిడీ ద్వారా అందించాలని ఆలోచనతో ఆగ్రోస్ రైతు సేవా ప్రభుత్వ అనుమతితో రైతులకు మేలు కొరకే ఈ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, ఆకుల మహేందర్, ఎంపిటిసి ఆరెల్లి సరోజన - మొండయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, బోడకుంట చిన్న స్వామి, మ్యాడగోని కొమురయ్య, కన్వర్ డాక్టర్ సతీష్, యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, రాయిళ్ళ రాజేశం, సింగిల్ విండో డైరెక్టర్ తాళ్ళపల్లి సదయ్య, తాళ్ళపల్లి దుర్గయ్య, రావుల స్వామి, అంబాల కుమార్, గసెట్టి రాజయ్య, అంజయ్య, చంద్రయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా షుగర్ నిర్ధారణ పరీక్షలు

<u>ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :</u>

మండలంలోని వర్షకొండ గ్రామ పంచాయితీ ఆవరణలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్షల శిబిరం శనివారం నిర్వహించారు. ఇట్టి శిబిరంలో సుమారు 148మందికి షుగర్ వ్యాధి పరీక్షలు నిర్వహించగా 8మందికి నిర్ధారణ చేశారు. ఇట్టి క్యాంప్ ఏర్పాటు పట్ల గ్రామస్థులు క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డిస్టిక్ సెకండ్ గవర్నర్ ఎన్‌వి రావు, డిస్టిక్ డయాబెటిక్ కో ఆర్డినేటర్ గంద్ర దిలిప్‌రావు, మండలక్లబ్ అధ్యక్షుడు లేటి చిన్నారెడ్డి, కోశాధికారి ముత యంరెడ్డి, మండల ఎంపిటిసి ఫోరం అద్యక్షుడు పొనకంటి వెంకట్, ఆర్‌సి ఉషాకిరణ్, దొంతుల తుకారాం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### మునుగోడు ఉప ఎన్నిక, జోడోయాత్రలో కష్టపడ్డ

## నాయకులను అభినందించిన రేవంత్ రెడ్డి

<u>జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:</u>

మునుగోడు ఉప ఎన్నికలో జోడో యాత్రలో కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ నేతలను శనివారం పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అభినందించారు. మధ్యాహ్నం హైదరాబాద్ నిజాం క్లబ్‌లో విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి శివ కుమార్ గౌడ్, ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు పెద్దపల్లి జట్టు తరుపున ఎంపిక



కమాన్‌పూర్, ప్రభాతవార్త.

ఈ నెల 13, 14న నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొనే పెద్దపల్లి జిల్లా జట్టుకు కమాన్‌పూర్ జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు సిహెచ్.శరణ్య, కె.అశ్విత, ఎం.సింధు ప్రియలు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పోటీలలో పాల్గొనే విద్యార్థులను మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సంపత్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ నెల 9న గోదావరిఖనిలో జరిగిన జిల్లా స్థాయిలో సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచిన రాష్ట్ర స్థాయికి ఎంపికైనందుకు అభినందిస్తూ, రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ఇదే ప్రతిభను జిల్లా జట్టు తరుపున కనబరచాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యక్షులు కె.రాజేశ్వర్ రావు, ఎం.రాంబాబు, కె.సుధాకర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

# మోడి సభకు రామగిరి బీజేపీ నాయకులు

రామగిరి, నవంబర్12, ప్రభాతవార్త



రామగుండం ఎరువుల కర్మాగారం ప్రారంభంకు వచ్చిన భారత ప్రధాని నరేంద్రమోడి సభకు రామగిరి బీజేపి నాయకులు మూల్మురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. వివరాల్లోకి వేళ్ళితే శనివారం రామగిరి మండలంలోని సీనియర్ బీజేపి నాయకులు మూల్మురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామగుండం ఎరువుల కర్మాగారం ప్రారంభంకు వచ్చిన భారత ప్రధాని నరేంద్రమోడి సభను విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తు బీజేపి నాయకులతో కలిసి శ్రీనివాస్ బైక్ ర్యాలీతో వెళ్లారు. రామగిరి మండలం వివిధ గ్రామాల నుంచి వెళ్లిన వారిలో బీజేపి నాయకులు శ్రీకాంత్, మహేష్, రమేష్, బుమేష్, నరేష్, రాజు, సత్యనారాయణ, బానయ్య, రాణి, మల్లక్క, సువర్ణ, తదితరులున్నారు.

# కమాన్‌పూర్ మండలంలో చేప పిల్లల పంపిణీ

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని చెరువుల, కుంటల్లో చేప పిల్లల పెంపకానికి సంబంధించిన చేపలను మత్స్య శాఖ ఆధ్వర్యంలో కమాన్‌పూర్ మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో మండలంలోని గ్రామాల మత్స్యకార సహకార సంఘాల సభ్యులకు శనివారం పంపిణీ చేశారు. మండలంలోని 22 చెరువులకు 2,74,760 చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారితోపాటు చెరువులు సంబంధించిన మత్స్య శాఖ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన నూతన మార్కెట్ పాలక వర్గం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌ను చొప్పదండి పట్టణంలోని జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ కమిటి పాలక వర్గం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, వైస్‌చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించి పూలబొకే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే పాలక వర్గాన్ని అందరిని శాలువాతో సన్మానించారు. మార్కెట్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకుని రావాలని రైతుల పక్షాన నిలువాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు గాండ్ల శ్రీనివాస్, బైరగోని ఆనందం, దుబ్బాక మల్లేశం, జీడి మధు, ఏనుగు స్వామిరెడ్డి, వడ్లూరి భూమయ్య, ఉస్కేమల్ల మధు, చొక్కల్ల తిరుపతి, తాళ్లపల్లి రాజమల్లయ్య, మారం రాజు, తొడుపునూరి వెంకటేష్, నలుమాచు కాశినాథం,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ఎల్ఐసి పాలసీ కుటుంబానికి భరోసాగా నిలుస్తుంది

**- ఎల్ఐసి డెవలప్‌మెంట్ అధికారి గౌడ సత్యనారాయణ**

చొప్పదండి ప్రభాతవ్తార:



ప్రతి ఇంటికి ఎల్ఐసి పాలసీ ఉంటే వారి కుటుంబానికి భరోసా నిస్తుందని కరీంనగర్ బ్రాంచి-2 ఎల్ఐసి డెవలప్‌మెంట్ ఆఫీసర్ గౌడ సత్యనారాయణ అన్నారు. ఈమేరకు చొప్పదండి పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ మహ్మద్ రఫీ గత కొద్దిరోజుల క్రిందట గుండెపోటుతో మరణించగా వారి కుటుంబానికి ఎల్ఐసి చెక్కును రెండు లక్షల నలబై ఏడువేల ఏడువందల నలబై ఎనిమిది రూపాయలను అందజేసి మాట్లాడారు. ప్రతి వ్యక్తికి ఎల్ఐసిపాలసీ ఉంటే అనుకొని సంఘటనలు జరిగినప్పుడు వారిమీద ఆదారపడ్డ వారికి ఆర్థిక స్వవలంబన కలుగుతుందని అన్నారు. ఎల్ఐసి అడ్వజయిర్లు సంప్రదించినప్పుడు కాదు అనకుండా పాలసీ చేయాలని సూచించారు. కుటుంబానికి ఈ పాలసీలు రక్షణగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఆడ్వైజర్ ఆడేపు శ్రీనివాస్ మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఛలో రామగుండం తరలివెళ్ళిన బిజెపి శ్రేణులు

మెట్‌పల్లి / మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



6210 కోట్లతో పునరుద్ధరించిన రామగుండం ఎరువుల కర్మాగారాన్ని జాతికి అంకితం చేయడానికి తెలంగాణకి వచ్చిన ప్రధాన మోడి రామగుండం భారీ సభకు బిజెపి పట్టణాధ్యక్షుడ బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు శనివారం బస్సుల్లో బయల్దేరారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణాధ్యక్షుడు మాట్లాడుతూ ఇట్టి ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరించడం వలన తెలంగాణ రైతులకు ఇకముందు క్యూలైన్ ఉండదని తెలంగాణ రాష్ట్రంలో ఎటువంటి ఎరువుల కొరత ఉండబోదని ప్లాట్‌మార్కెట్ సమస్య ఉండదని కేంద్ర ప్రభుత్వం ఎరువులపై అందించే సబ్సిడి ధరకే ఎరువులు రైతులకు లభ్యమయ్యే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సాంబారిప్రభాకర్, బిజెవైఎం నాయకులు దొనికేల నవీన్, బొడ్ల నరేష్, లావణ్య, కొయ్యల లక్ష్మణ్, బొడ్ల గౌతమ్, కుడుకుల రఘు, జెట్టి రూపేష్‌రాజు, కలికోట శ్రీకాంత్, సుంకె ఆశోక్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

**మెట్‌పల్లి రూరల్...**

రామగుండంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పర్యటిస్తున్న సందర్భంగా బిజెపి మెట్‌పల్లి మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు, అభిమానులు శనివారం బస్సుల్లో తరలివెళ్ళారు. ఈ సందర్భంగా బిజెపి మండలాద్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగానికి మేలు చేసిన రామ గుండం ఎరువుల కర్మా గారం రెండు దశాబ్దాల నుండి మూత పడగా 6210కోట్లతో కర్మాగారాన్ని పునరుద్ధరించిన ప్రధాని మోడికి యావత్ రైతాంగం తరుపున ధన్య వాదాలు తెలిపారు. ఇట్టి ఎరువుల ఫ్యాక్టరీ పునరు ద్ధరించడం వలన తెలంగాణ రైతులకు ఇకముందు క్యూలైన్ ఉండదని తెలంగాణ రాష్ట్రంలో ఎటువంటి ఎరువుల కొరత ఉండ బోదని ప్లాట్ మార్కెట్ సమస్య ఉండదని కేంద్ర ప్రభుత్వం ఎరువులపై అందించే సబ్సిడి ధరకే ఎరువులు రైతులకు లభ్యమయ్యే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల శ్రీనివాస్, గంట రాజేశ్వర్, పులి సంజీవ్, ఏపూరి రాజు, రాపర్తి లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లను బిసి-డి నుండి బిసి-ఎ లోకి మార్చే ప్రక్రియ చేపట్టాలి

**-ముదిరాజ్ సంఘ జిల్లా అధ్యక్షుడు నీలం పెద్దలు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

విద్యా, ఉద్యోగాల విషయంలో తరతరాలుగా ముదిరాజ్‌లకు అన్యాయం జరుగుతుందని ముదిరాజ్‌లను బిసి-డి నుండి బిసి-ఎ లోకి మార్చే ప్రక్రియను బిసి కమీషన్ చేపట్టాలని -ముదిరాజ్ సంఘ జిల్లా అధ్యక్షుడు నీలం పెద్దలు ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఆర్అండ్ బి ఫంక్షన్ హాల్‌లో మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ ముదిరాజ్ సంఘాల ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఈనెల 21 తెలంగాణ మహారాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవంకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో ఫిష్ రిషి సోసైటీ ఎన్నికలు పూర్తి చేసి తెలంగాణ రాష్ట్ర ఫిష్‌రిష్ ఫెడరేషన్ ఎన్నికలు జరిపించాలి. మత్స్య సంపద దోపిడి నివారణ కొరకు మత్స్య సంరక్షణ కొరకు సంరక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. ముదిరాజ్ కార్పొరేషన్ కొరకు వెయ్యికొట్ల రూ.లు కేటాయించాలని తెలంగాణ మత్స్యశాఖకు రూ.300కోట్లు కేటాయించి విధ పథకాల రూపంలో మత్స్యకుటుంబాలను ఆదుకోవాలన్నారు. తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నదులు మేజర్ రిజర్వేషన్ రిజర్వాయర్లలో భారీ ఎత్తున చేపలు పెంపకాన్ని చేపట్టి వచ్చే ఆదాయాన్ని మత్స్యకారులకు పంచాలన్నారు. ఈనెల 21న మహాసభకు అన్ని గ్రామాలలో పట్టణాలల నుండి అత్యధికంగా ముదిరాజ్‌లు తరలిరావాలని ర్యాలీలు తీసి ముదిరాజ్ జెండాను ప్రతి ఇంటా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంల ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి తోకల రాజేశ్వర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు రాంబాబు, నాయకులు పోచయ్య, మెట్‌పల్లి మండలాధ్యక్షుడు రాజేందర్, మల్లాపూర్ అధ్యక్షుడు బూస రాజం, శ్రీనివాస్, జక్కం బాబు, యామ గణేష్, భూమయ్య, రాజగంగారాం, అంజయ్య, జయరాజ్, పాల్గొన్నారు.



# మహిళలు రాజకీయంగా ఎదిగినప్పుడే సాదికారత ఏర్పడుతుంది

**చొప్పదండి ప్రభాతవార్త:**

మహిళా కాంగ్రెస్ పార్టీ బలోపేతం మహిళా సాధికారితమై చొప్పదండి మండల కేంద్రంలో చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలోమహిళలతో సమావేశం ఏర్పాటు చేయగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అథితిగా కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి హజరై మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా ఎదిగినప్పుడే సాధికారత ఏర్పడుతుందని, అదేవిధంగా చట్ట సభలలో మహిళలు 50% ఉన్నప్పుడే మహిళలకు గౌరవం దక్కుతుందని అన్నారు. అలాగే మహిళల హక్కులపై మహిళల భద్రతపై మహిళలు చైతన్యవంతంగా ఉండాలని



కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను చిన్నచూపు చూస్తుందని, శాసన సభలో సభ్యులు 5% మంది, పార్లమెంటులో 10% మంది మాత్రమే చట్టసభలలో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేలా ప్రతి మహిళా కృషి చేయాలని అధికారంలోకి రాగానే మహిళా బిల్లును తీసుకోస్తామని హమి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పట్టణ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులు మడుపు మోహన్, చొప్పదండి కౌన్సిలర్ పెరు మండ్ల మానస గంగయ్య, చొప్పదండి మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు దూస అనసూయ, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్, రామడుగు మండల మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు గుడ్ల భవానీతో పాటు మహిళలు పాల్గోన్నారు.

## ఇద్దరి అంధులకు చూపులు ప్రసాదించిన నేత్రదాత బుడిగే రాజమ్మ

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండల కేంద్రంలో బుడిగె రాజమ్మ (56) అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. సమాజ హితం కోసం ఆమె నేత్రాలను మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి దానం చేయడానికి కుటుంబ సభ్యులు ముందుకు రావడంతో సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో రాజమ్మ నేత్రాలను, టెక్నిషియన్ గాజుల సతీష్ ద్వారా సేకరించారు. అనంతరం సేకరించిన నేత్రాలను హైదరాబాద్ లోని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్‌కు తరలించారు. ఈ సందర్భంగా నేత్రదానం చేయడానికి సహకరించిన క్యాతం వెంకటేశ్వర్లు, నేత్రదాన కుమారుడు బుడిగె రమేష్, కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు టి. శ్రవణ్ కుమార్, లింగమూర్తి, భీష్మాచారి, కెఎస్. వాసు, రాజమౌళి అభినందించారు.

## వేదిరలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

**రామడుగు ప్రభాతవార్త:**



హైద్రాబాద్ సర్కిల్ వరంగల్ రీజనల్ ఆదేశాల మేరకు నాబార్డ్ ఆర్థిక సహాయంతో వెదిర కెనరా బ్యాంకు ఆద్వర్యంలో మండల ంలోని వెదిర తోపాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు కె ఎస్ రూరల్ మీడియా కళాజాత బృందం సభ్యులు మాటలు, పాటలు, మ్యాజిక్ షో ద్వారా ప్రజలకుబ్యాంకు పథకాలు ప్రధాన మంత్రి సరుక్షబీమా యోజన, జీవనజ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, గోల్డ్ లోన్స్, వ్యవసాయ ఋణాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే సైబర్ మోసాల గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలిపారు. వెదిర కెనరా బ్యాంకు మేనేజర్ సత్య, సిఏలు తిరుపతి, మౌనిక, కాంత, కళావతి పాల్గోన్నారు

## తాత్కాలిక పద్దతిలో బోధనకు దరఖాస్తుల ఆహ్వానం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల పిజిటి సైన్స్,పిజిక్స్ ఖాళీలకు తాత్కాలిక పద్దతిలో బోధనకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ప్రాంతియ సమన్వయకర్త డియస్ వెంకన్న ప్రకటనలో శనివారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిజి,బిఈడి,టిఈటి అర్హత కలిగిన మహిళ అభ్యర్థుల దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఈ నెల 15న ఒరిజినల్ సర్టిపికెట్స్‌తో తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల ఇందిరమ్మ కాలని సారంపల్లి హాజరు కావాలని పేర్కొన్నారు. వివరాల కోసం 8333925362 నెంబర్‌కు సంప్రదించాలని అన్నారు.

## షర్మీలాను విమర్శిస్తే సహించేది లేదు

**- వైఎస్ఆర్ టిపి తడగొండ సత్యరాజ్ వర్మ**

**చొప్పదండి ప్రభాతవార్త:**

వైఎస్ఆర్ టిపి అదినేత షర్మిలను విమర్శిస్తే సహించేది లేదని,



చొప్పదండి నియోజక వర్గ వైఎస్ఆర్ టిపి ఇంచార్జీ తడగొండ సత్యరాజ్‌వర్మ అన్నారు. తెలంగాణలో ఉన్న నాలుగు కోట్ల ప్రజల పక్షాన ఉంటూ తెలంగాణ పార్టీని స్థాపించిప్రజా ప్రస్థానంతో ప్రజలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. పాదయాత్ర ద్వారా షర్మిలతో చలగాటమాడాలని చూస్తే ప్రజాగ్రాహానికి గురికాక తప్పదని అన్నారు. మండల పరిదిలోని ఆర్నకొండలో దివంగత మహనేత వైఎస్ఆర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ చేశారు. పనుల పరిశీలన విగ్రహాల పరిరక్షణ కమిటి చైర్మెన్ నీలం రమేష్ పార్టీ మండల అద్యక్షులు సింగిరెడ్డి రాజేందర్ రెడ్డి, పార్టీ నేతలు హైకోర్టున్యాయవాది ఎడపల్లి భూమేష్, దర్మపురి ఇంచార్జీ జీడి ప్రేమ్‌సాగర్, గడ్డం మల్లారెడ్డి, మొదుంపల్లి రాయమల్లు, నేరేళ్ల స్వామి తదితరులు పాల్గోన్నారు.

## మోడీ పర్యటనను అడ్డుకోకుండా సిపిఐ నాయకుల ముందస్తు అరెస్టు

**ఓదెల, ప్రభాత వార్త:**

పెద్దపల్లి జిల్లా రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని జాతికి అంకితం చేయడంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటనను అడ్డుకోవాలని సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపునివ్వగా నరేంద్ర మోదీ పర్యటనను అడ్డుకోకుండా ముందస్తుగా పోత్కపల్లి పోలీసులు శుక్రవారం రాత్రి ఓదెల మండలంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కోడం స్వామి మాట్లాడుతూ... ప్రజా సమస్యలో భాగంగా బిజెపి పార్టీ కార్పొరేట్ కంపెనీలకు వస్తను పలుకుతూ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు వైపు మొగ్గు చూపడం, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేద ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో మరిన్ని సమస్యలపై పోరాటం చేస్తాము కానీ అక్రమ అరెస్టులతో భయపడేది లేదని వారన్నారు. అరెస్టు అయిన వారిలో




మండల సిపిఐ కార్యదర్శి కోడం స్వామి, మండల సహాయ కార్యదర్శి ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు రంగు శంకర్ గౌడ్, వివిధ గ్రామాల కార్యదర్శులు సుత్రాల స్వామి, సమ్మెట నాగేందర్, తుమ్మల సగయ్య, దామెర రాజయ్య, తాళ్ళపల్లి రాజు, చెరుకు సమ్మయ్యలు ఉన్నారు. సాయంత్రం వీరిని సొంత పూచికత్తుపై విడుదల చేసినట్లు ఏఎస్ఐ లక్ష్మిరాజం తెలిపారు.




## వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్ఎల్‌సి పాడి కౌశిక్‌రెడ్డి

**ప్రభాతవార్త, ఇల్లందకుంట :**



ఇల్లందకుంట మండలంలోని బూజునూరు గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఎమ్ఎల్‌సి పాడి కౌశిక్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన వరిధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని అన్నారు. కావున నాణ్యమైన వరిధాన్యాన్ని తెచ్చి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పావని, కెడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్, గ్రామ సర్పంచ్ అరుణ, ఉపసర్పంచ్ మల్లయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలిప్ పండ్ చెక్కుల పంపిణి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



సిఎం రిలిప్‌పండ్ చెక్కులను 17వార్డు లబ్ధిదారులకు వార్డు కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ అందజేశారు.ఈ సందర్భంగా నీరజ మాట్లాడుతూ నిరుపేదలకు మేరుగైన వైద్య ఖర్యులకు సిఎం రిలిప్ పండ్ ఉపయెగపడుతుందని అన్నారు.కటుకం నిర్మలకు 20వేల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజి వార్డు కౌన్సిలర్ పూర్ణచందర్,అంజనేయులు,సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలవ్వండి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రక్తదానం చేసి, ప్రాణదాతలవ్వాలని పలువురు వక్తలు అన్నారు.




గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో కావ్య అనే గర్బిణికి డెలివరీ నిమిత్తం ఎ పాజిటివ్ బ్లడ్ ఎమర్జెన్సీ కావడంతో సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కాంపెల్లి సతీష్ విషయం తెలుసుకొని అభిమాన సంఘాల నాయకులకు తెలిపారు. తక్షణమే స్పందించిన ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆకారపు విజయ్ రెడ్డి రక్తదానం చేసి ఆపదలో ఉన్న గర్బిణికి సహాయం అందించారు. రక్తదానం చేసిన విజయ్ రెడ్డికి గర్బిణి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. విజయ్ రెడ్డిని సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్య వేదిక నాయకులు గట్ల రమేష్, గుండేటి రాజేష్, కాంపల్లి సతీష్, బూడిద రాజేష్, గడ్డి కుమార్, మెరుగు శ్రీనివాస్, మిడిదొడ్డ ప్రవీణ్, రవీందర్ రావు, ప్రశాంత్, పంజా అశోక్, వేణు, రాజేందర్, మహేందర్, సాయి, ప్రదీప్ తదితరులు అభినందించారు.

## విద్యార్థులకు హ్యాండ్ వాషింగ్‌పై అవగాహన

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని గుండంపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చేతులను శుభ్రంగా ఉంచుకోవడంపై శనివారం అవగాహన సదస్సు కల్పించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనిసెఫ్ లీడ్ వాలంటీర్ శ్రావణి మాట్లాడుతూ చేతులను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవడం వల్ల రోగాలను దూరంగా ఉంచవచ్చని అనేక వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. ఆహారం తీసుకునే ముందు చేతులను ఖచ్చితంగా 40సెకన్ల పాటు సబ్బు లేదా హాండ్ వాష్‌తో శుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రతపై విద్యార్థులు ఇంటిలో వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు సర్పంచ్ ధనరేకుల మల్లు సంతోష్ హండ్ వాష్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కర్యాక్రమంలో ఉపసర్పంచ్ వేణు, ఎంపిటిసి మామిడి మంజుల లక్ష్మారెడ్డి, పంచాయితీ కార్యదర్శి నారాయణ, హెచ్ఎం చంద్రప్రకాస్, లక్ష్మిపతి, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న జడ్పీటిసి బొద్దుల

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి మండలం దేవునిపల్లె గ్రామంలోని శ్రీలక్ష్మీనారసింహస్వామి జాతరలో భాగంగా శనివారం కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని దేవదేవుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. వీరి వెంట సర్పంచ్ శ్రీనివాస్,కమాన్‌పూర్ వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్,ఎంపీటీసీ దండే వెంకటేశ్వర్లు,కేసీఆర్ సేవాదళం జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల కాంతాయలతో పాటు టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తూ వ్యక్తి మృతి

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలం లోని ఆవునూరు గ్రామానికి చెందిన జి.దేవిరెడ్డి శుక్రవారం రాత్రి సుమారు ఎనిమిది గంటల ప్రాంతంలో తన గ్రామం నుండి గూడెం గ్రామానికి బైక్‌పై వెళ్తుండగా అతివేగం, అజాగ్రత్తగా బైక్‌ను నడపడం వల్ల గూడెం గ్రామ శివారులోని మూలమలుపు వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కన పొలాల్లోకి దూసుకెళ్ళి క్రిందపడగా తలకు ఇతర శరీర భాగాలకు గాయాలై తీవ్ర రక్తస్రావం జరిగి చనిపోయాడని రాత్రి పడిపోయని వ్యక్తిని శనివారం ఉదయం సుమారు ఎనిమిది గంటల వరకు ఎవరూ చూడలేదని పొలాల వద్దకు అటువైపుగా వెళ్ళిన రైతులు చూసేసరికి బైక్‌తో పాటు అతను పడి ఉన్నాడని వెంటనే పోలీసులకు సమాచారం అందించామని గ్రామస్తులు తెలిపారు. కాగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అతివేగం ప్రమాదకరమని మండల ప్రజలు పరిమితికి మించి వేగంగా వాహనాలు నడుపవద్దని కుటుంబ సభ్యులకు శోకాన్ని మిగల్చవద్దని ప్రజలకు సూచించారు. మృతుడి భార్య జి.పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ముత్యంపేట, చిట్టాపూర్, గుండంపల్లి, సాతారం, గొర్రెపల్లి, వెంపల్లి వెంకట్రావుపేట గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం ఆధ్వర్యంలో ఎంపిపి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించారు. ఇట్టి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందించే మద్దతు ధరతో లబ్దిపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు విష్ణు, నరేష్, గంగనర్సయ్య, సాయికుమార్, సొసైటీ చైర్మెన్ తక్కలపల్లి నరేష్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, బద్దం అంజిరెడ్డి, వెంపేట నర్సారెడ్డి, ఎపిఎం రాజేష్, సిఈఒ నరేష్, టిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, పాల్గొన్నారు.

## వామపక్షాల నాయకుల అర్ధరాత్రి అరెస్ట్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మంగపేట గ్రామానికి చెందిన రైతు కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మంద రాజేందర్,గంగారం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్,ఏదులాపూర్ గ్రామానికి చెందిన ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షుడు రామగల్ల సురేష్‌లను,శుక్రవారం రోజున అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రామగుండం రాకలు అడ్డుకుంటారనే ఉద్దశంతో వామపక్ష నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం తగదన్నారు. ఈ అరెస్టులు తీవ్రంగా ఖండించారు.

## న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన

ముస్తాబాద్, ప్రభాతవార్త :




మండలంలోని పలు గ్రామాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై, న్యాయ సేవలపై ప్రజలకు, వివిధ వర్గాల వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల న్యాయ సలహాదారు కూర సంతోష్‌తో పాటు సిరిసిల్ల జిల్లా కోర్టు న్యాయవాదులు జె.ప్రశాంత్‌గౌడ్, మల్లారపు సంతోష్‌రెడ్డి, అవధూత శేఖర్, వాతపు మౌళి, కొల్లూరి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్ గౌతంరావు

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలంలోని పోతుగల్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రభుత్వ సహాయం కోసం దరఖాస్తు చేసుకోగా సీఎం సహాయనిధి నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులైన బైరి దేవదాసుకు 15 వేలు, చింతల లక్ష్మికి 34 వేల రూపాయల చెక్కును నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి సర్పంచ్ గౌతంరావు అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కె.బాలకిషన్, మండల బీసీ సెల్ అధ్యక్షులు జి.శంకర్, రమేశ్, టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రేపాక బాలనర్సు, ఈర్ల విదా ్యధర్, చెక్కపల్లి నాగరాజు, పెరుమణి రాజశేఖర్ పాల్గొన్నారు.

## మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి ఘన నివాళులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకుడు తుమ్మల వెంకటరమణారెడ్డి(దాము) 14వ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని కొత్తబస్టాండ్ సమీపంలోని దాము విగ్రహానికి బిజెపి శ్రేణులు శనివారం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా దాము చేసిన సేవలు మరువరానివని, ప్రజల మనిషిగా ప్రజల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారాని కొనియడారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నాయకులు జెఎన్.సునీతా వెంకట్, సాంబారి ప్రభాకర్, నవీన్‌రావు, సుఖేంధర్‌గౌడ్, సదాశివ్, గణేష్, బద్దం గంగారెడ్డి, గడ్డం రాజిరెడ్డి, దోనికెల నవీన్, విజయ్, రంజిత్, రమేష్, శ్రీనివాస్, యాదగిరి బాబు, మారెపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సభకు తరలిన బిజెపి నాయకులు

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండల పరిధీలోని అన్ని గ్రామాల నుండి శనివారం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట రెడ్డి, మండల అధ్యక్షులు చల్లా ఐలయ్య ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో రామగుండంలో ఆర్ఎఫ్‌సిఎల్ ప్రారంభోత్సవానికి తరలివెళ్ళారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు వెళ్ళారు.

## డివైఎఫ్ ఎస్ఎఫ్ఐ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం

**- అక్రమ అరెస్టులను ఖండించిన నాయకులు**

ముస్తాబాద్, ప్రభాతవార్త :



ప్రధాన మంత్రి మోదీ తెలంగాణలో పర్యటన సందర్భంగా మండలంలోని డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులను రాత్రికి రాత్రి అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాఖేష్‌లు ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉండి ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలపై వినతులు, విజ్ఞప్తులు, పోరాటాలు చేసినా వారి సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వాలు కనీసం స్పందించే పరిస్థితులు లేవని జాతీయ విద్యా విధానం వల్ల చాలామంది విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఉన్నాయి కాబట్టి ఆ విధానాన్ని వ్యతిరేకిస్తున్నటువంటి నాయకులను ప్రధాని పర్యటన సందర్భంగా అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. తక్షణమే నూతన విద్యా విధానాన్ని రద్దుచేయాలని అదేవిధంగా నిరుదో ్యగ యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో ముందస్తు బాలల దినోత్సవ వేడుకలు






**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో ముందస్తు బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శనివారం పాఠశాల డైరెక్టర్ బియ్యల హరిచరణ్ రావు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ భారతదేశాన్ని దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి పథంలో నడిపించిన సమర్థత జవహర్‌లాల్ నెహ్రూకే సొంతమని అన్నారు. స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్‌వారితో పోరాటం చేసేటప్పుడు మహాత్మాగాంధీకి ఈయన ప్రథమ శిష్యుడిగా ఉండేవారని, స్వాతంత్ర్యం సంపాధించిన తరువాత భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా పనిచేశారని కొనియాడారు. ఆయన పాలనకాలంలో దేశంలో బాలల అభివృద్ధికి ఎంతో కృషి జరిగిందని అన్నారు. అందుకే ఆయన పుట్టిన రోజు నాడు మన దేశంలో బాలలంతా పండుగ చేసుకుంటారని, బాలల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్నారి విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, పువ్వులు, కూరగాయలు, జంతువులు, పక్షులు, కార్టూన్, వివిధ రకాల వృత్తులు, దేవతలు,స్వతంత్ర్య సమరయోధుల వేషధారణ, నాటికలు చూపరులను మంత్రముగ్ధులను చేసాయి. అదే విధంగా నాన్నప్రేమపై వేసిన నాటిక అందరిని ఆలోచింప చేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యల హరిచరణ్‌రావు, శ్రీధర్‌రావు, మౌనికరావు, సుమన్‌రావు, అజితరావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దగ్ధం



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు నిరసనగా టిఆర్ఎస్వీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. మోదీ తెలంగాణకు ఏం చేసాడో...? ఏం చేస్తాడో...?? చెప్పకుండా తెలంగాణ పర్యటనను వెంటనే మానుకోవాలని టిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేసి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ సంఘీభావం తెలపడం జరిగింది. అనంతరం టిఆర్ఎస్వీ నాయకులు అన్నం ప్రవీణ్, పర్లపల్లి నాగరాజు, ఆలేటి శ్రీరామ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మాధారపు రత్నాకర్‌లు మాట్లాడుతూ... గతంలోనే ప్రారంభమైన రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని మళ్లీ ప్రారంభం చేయడం వెనుక మోదీ అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు...? కేవలం టిఆర్ఎస్ పార్టీ మునుగోడు గెలుపును, ఆపరేషన్ లోటస్‌లో భాగంగా మోడీ, అమిత్ షాలు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన వ్యవహారాన్ని ఏమార్చి రాజకీయ లబ్ది పొందాలని తెలంగాణకు మోదీ వస్తున్నారని అన్నారు. జిల్లాకో నవోదయ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐటిఐఆర్ ప్రాజెక్టు తెలంగాణ విభజన హామీలు నెరవేర్చి తెలంగాణపై మోదీకి ఉన్న ప్రేమను రుజువు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వీ నాయకులు అన్నం ప్రవీణ్, పర్లపల్లి నాగరాజు, ఆలేటి శ్రీరామ్, ఆవుల తిరుపతి, ఏఐఎస్ఎఫ్ నాయకులు మాధారపు రత్నాకర్, టిఆర్ఎస్వీ నాయకులు సామాల రాజిరెడ్డి, కొత్తగట్టు భాస్కర్, మరిగిద్దె రాజు, రాజేందర్, రమేష్, రాజు, మధు, కుమార్, శివ, ప్రశాంత్, నవీన్, సుమారు వెయ్యి మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోదీ సభకు తరలిన బీజేపీ నాయకులు



**కోరుట్ల, ప్రభాతవార్త:** రామగుండం పట్టణంలో రూ.6210కోట్లతో పునరుద్దరించిన రామగుండం ఎరువుల కర్మాగారాన్ని జాతికి అంకితం చేయడానికి తెలంగాణకి వెచ్చేస్తున్న ప్రధాని నరేంద్రమోదీ సభకు పెద్ద ఎత్తున బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బయలుదేరారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి పోతంగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు క్యూలైన్లలో ఎదురు చూడకుండా బ్లాక్ మార్కెట్ సమస్య లేకుండా, సబ్సిడీ ధరలకే యూరియాని రైతులకు అందిస్తూ ఎరువుల కొరతను తీరుస్తున్న ఘనత మోదీ ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సురభి నవీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్, కౌన్సిలర్లు మాడవేని నరేష్, శీలం విజయలక్ష్మీవేణుగోపాల్, అలేఖ్యమురళి, సునీతారాజశేఖర్, నాయకులు రావమడుగు శ్రీనివాస్, పాతర్ల నర్సయ్య, తిరుమల వాసు, వెంకటేష్, రంజిత్, రాజేందర్, రమేష్, ఉదయ్, రాజు, వాజిద్, అశోక్, రాజేందర్, వెంకటిరాజేష్, శ్రావణ్, నగేష్, సాగర్, నరేష్, శేఖర్, సాయి, శ్రీనివాస్, సంతోష్, సురేష్, రమేష్, ముకేష్, బీజేపీ, బీజేవైయం నాయకులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ ఫోటోకు వినతిపత్రం అందజేసి టిఆర్ఎస్ నేతల వినూత్న నిరసన

**- ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణానికి నిధులు తేవడంలో ఎంపీ విఫలమయ్యారని విమర్శ**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని బద్దెనపల్లిలో ఉన్న ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణానికి నిధులు తేవడంలో ఎంపీ బండి సంజయ్ విఫలమయ్యాడంటూ ఈఎస్ఐ హాస్పిటల్ ప్రహరీ గోడకు టిఆర్ఎస్ నేతలు బండి సంజయ్ ఫోటో పెట్టి వినతిపత్రం అందజేసి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ కేంద్రంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపెడుతుందని మండిపడ్డారు. బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణానికి నిధులు తేకపోవడం సిగ్గుచేటన్నారు. బండి సంజయ్ ఎంపీగా గెలిచిన తర్వాత నిధులు తీసుకురావాలని అనేకసార్లు నిరసన తెలిపిన ఎంపీ పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేటిఆర్ కూడా చాలాసార్లు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించిన స్పందించలేదని వెల్లడించారు. ప్రహరీకే పరిమితమైన హాస్పిటల్ నిర్మాణానికి ఎంపీ నిధులు తెచ్చి బీడీ కార్మికులకు ఆరోగ్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా కేంద్ర నిధులు తేలేదని స్పష్టం చేశారు. ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోతే రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇవ్వకుండా రాష్ట్రంపై అడుగడుగునా వివక్ష చూపిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ వ్యతిరేకంగా రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని విభజన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చని నరేంద్ర మోడీ తెలంగాణకు రావడం సిగ్గుచేటని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రైతు సెల్ మండల ఉపాధ్యక్షుడు కొక్కిరాల ఆగంరావు, చెన్నమనేని రాజేశ్వరరావు, బొద్దుల రాజేష్, సిలివేరి స్టెప్పి, పిట్ల విన్ను, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## గణపతి ఆలయంలో అభిషేకం

మొదటి పేజీ తరువాయి...



వేద పండితులు పాలేపు ప్రవీణ్‌శర్మ, ముత్యాల శర్మ, వేదపండితులు మధురామ శర్మలు ఉదయం వేళలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభిషేకం, హారతి, మంత్రపుష్పం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు రామలింగేశ్వరస్వామి, గణపతి ఆలయాన్ని దర్శించుకున్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా జాతీయ విద్య దినోత్సవ వేడుకలు




**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో జాతీయ విద్య దినోత్సవ, మౌలానా అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ... విద్య ద్వారా సమాజంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టవచ్చని, పేదరిక నిర్మూలనలో ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. భారతదేశ విద్యా విధానం చాలా గొప్పదని, ఇతర దేశాలకు ఆదర్శంగా ఉందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని చెప్పారు. విద్య రంగానికి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ విశిష్ట సేవలందించారని ఆయన తెలిపారు. ఆయన భారతదేశ ప్రథమ విద్యా శాఖ మాత్యులుగా ఎంతో కృషి చేశారని, సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికి విద్య అందేలా ప్రణాళికలు రూపొందించి చారిత్రాత్మకంగా ప్రజల హృదయాల్లో చోటు సంపాదించుకున్న మహనేత అని ఆయన అన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారతదేశ అత్యున్నత పురస్కారం అయిన భారతరత్నను పొందారని, దేశం యొక్క విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి విద్యా రంగం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలలో సత్తాచాటిన పారమిత విద్యార్థులు



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** సెప్టెంబర్ నెలలో దేశవ్యాప్తంగా జరిగిన రీడ్ ఇండియా సెలబ్రేషన్స్ పోటీలలో పారమిత విద్యార్థులు విజేతలుగా నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కమలాకర్ తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యార్థులలో పుస్తక పఠనంపై ఆసక్తి కలిపించి విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయాలనే ఉద్దేశ్యంతో రీడ్ ఇండియా సంస్థ వారు చదువు – ఆలోచించు – స్పందించు అనే లక్ష్యంతో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పారమిత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మణిస్కంద, 6వ తరగతి చదువుతున్న అభిజీత్‌రెడ్డి, 5వ తరగతి చదువుతున్న అనురాగ్‌రెడ్డి విజేతలుగా నిలిచారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఎంపిక కాబడిన మొదటి 86 మంది విజేతలలో పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు నిలవడం గర్వకారణమని అన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను పారమిత పాఠశాల అధినేత డాక్టర్ ప్రసాదరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనుకర్‌రావు, రశ్మిత, వినోదరావు, యువిఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వానర రూపంలో రైతులకు తప్పని తిప్పలు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రాశులు పోసిన రైతులకు వానర సైన్యంతోను తిప్పలు తప్పడం లేదు. పై చిత్రాన్ని తెర్లుమద్ది గ్రామంలో వార్త విలేఖరి క్లిక్ మనిపించారు. పంట పండించడానికి రైతుకు తుకం దున్నినప్పటి నుండి నాటు, కలుపు, మందు చల్లడం, ట్రాక్టర్, హార్వేస్టర్, అకాల వర్షాలు ఇలా వీటన్నింటిని భరించి వరికోతలు పూర్తిచేసి కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి రైస్ మిల్లుకు చేరిన ధాన్యాన్ని తాలు, తరుగు, ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని దించుకునే వరకు రైతు ఇబ్బంది పడుతావుంటే ఇప్పుడు కొత్తగా వానర సైన్యంతో ఇబ్బంది పడాల్సి వస్తుందని రైతులు బాధపడుతున్నారు. ఇలా మండలంలోని పలు కొనుగోలు సెంటర్లలో ధాన్యాన్ని ఎండబోస్తే కోతులదండు ధాన్యం వద్దే ఉంటూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ ఒక



దశలో కరవడానికి కూడా వస్తున్నాయని భయం భయంగా ధాన్యం రాశుల వద్ద గడపాల్సి వస్తుందని మరో పని చేసుకోకుండా ఇంటిల్లిపాదిమి వాటి కావలికే సరిపోతున్నామని రైతులకు ఇన్ని కష్టాలు ఏంటని నిట్టూర్చడమే తప్ప ఏమి చేయలేక పోతున్నామని కొనుగోలు సెంటర్ల వద్ద కోతుల బెడద ఎక్కువైందని రైతులు బాధపడ్డారు.

## రుద్రంగి నుంచి మానాల వరకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

**రుద్రంగి, ప్రభాతవార్త :**

రుద్రంగి నుంచి మానాల వరకు డబుల్ రోడ్డు విస్తరణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. రెండో విడత జరుగుతున్న రోడ్డు విస్తరణ డబుల్ రోడ్డు నిర్మాణ పనులను వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, తెరాస మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి, ఉమ్మడి మానాల సర్పంచులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుద్రంగి మేయిన్ రోడ్డు నుంచి మానాల వరకు 8 కిలోమీటర్ల మేరకు ఆర్అండ్‌బి రహదారి సింగిల్ రోడ్డుగా ఉండడంతో మంత్రి ప్రశాంత్‌రెడ్డి చొరవతో రోడ్డు విస్తరణ పనులు పూర్తయితే భీంగల్, ఆర్మూర్ నిజామాబాద్ నుంచి వచ్చే వాహనదారులకు వేములవాడ కరీంనగర్ వరకు రాకపోకలు ఇబ్బందులు కలగకుండా జరుగుతుంటాయని పేర్కొన్నారు. మానాల వరకు రోడ్డు పనులు పూర్తి కాగానే మర్రిమడ్ల రోడ్డు పనులు జరుగుతాయని తెలిపారు. డబుల్ రోడ్డుకు నిధులు మంజూరుకు కృషిచేసిన మంత్రి ప్రశాంత్‌రెడ్డికి నాయకులు గ్రామసు _లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మంగిలాల్, మోహన్, రాజు, గుగులోతు గజన్‌లాల్, లావుడియ్య రవి, నాయకులు బాధనవేణి రాజారాం, లక్కాకుల రమేష్, రవి, పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నేతల ముందస్తు అరెస్ట్

**వేములవాడరూరల్, ప్రభాతవార్త :**

ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా వేములవాడ రూరల్ మండలానికి చెందిన ఎమ్మార్ ్పఎస్ నేతలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వేములవాడ రూరల్ మండలానికి సంబంధించిన ఆవునూరు ప్రభాకర్, గుండా థామస్, తాండ్రల తిరుపతిని దేశ ప్రధాని నరేంద్ర మోడీ గోదావరిఖని బహిరంగ సభను అడ్డుకుంటారనే ఆలోచనతో ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా గుండా థామస్ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో మాదిగ మాదిగ ఉపకులాలను ఏబీసీడీల వర్గీకరణ కొరకు పార్లమెంట్‌లో బిల్లు పెట్టి వర్గీకరణ చెస్తానని మాట ఇచ్చి ఇప్పటికి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా పార్లమెంట్‌లో బిల్లు పెట్ట్టక మాదిగ, మాదిగ ఉప కులాలను మభ్యపెడుతూ వస్తున్నారని, ఇప్పటికైనా కళ్ళు తెరిచి వర్గీకరణ చేయకపోతే రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీకి ఓటుతో బుద్ధి చెబుదామని, బిజెపి నాయకులను గ్రామాల్లో తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.



## సింగిల్విండో కార్యాలయం ముందు రైతుల ధర్నా

**చందుర్తి, ప్రభాతవార్త :**

ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిస్తూ చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(సింగిల్విండో) కార్యాలయం ముందు స్థానిక నాయకులు, రైతులు శనివారం ధర్నా, ఆందోళన చేపట్టారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వారం రోజులైనప్పటికీ కొనుగోళ్లు చేపట్టకపోవడంతో ఆందోళన చేపట్టారు. అలాగే మిగతా మండలాల్లో 42 కిలోలకు తూకం వేస్తుండగా చందుర్తి మండలంలో 43 కిలోలకు తూకం వేసేందుకు సిద్ధం కాగా ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ సోమవారం నుండి ధాన్యం కొనుగోళ్లను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు ఇబ ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, రైతు సంఘం మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య, సింగిల్విండో డైరెక్టర్ చింతపంటి రామస్వామి, నాయకులు పులి



సత్యంగౌడ్, దారం చంద్రం, రవీందర్‌రెడ్డి, లింగాల రాజయ్య, రైతులు

## అత్యధిక ఎల్ఐసీ పాలసీలతో తెలంగాణలోనే నెంబర్ వన్ స్థానం కైవసం

**- ఎల్ఐసీలో త్రిబుల్ సెంచూరియన్ పాలసీలు**

**- ఎండిఆర్‌టిగా ఆవిర్భవించిన ఏజెంట్ సిద్ది లత శ్రీనివాస్ యాదవ్**

**- గజమాలతో సత్కరించిన జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

2022-23 సంవత్సరంలో తెలంగాణ వ్యాప్తంగా, కరీంనగర్ డివిజన్‌లో ప్రప్రథమ త్రిబుల్ సెంచూరియన్(321) పాలసీలు సాధించి ఎండిఆర్‌టిగా ఆవిర్భవించిన సిద్ది లత శ్రీనివాస్ యాదవ్ దంపతులను రగుడు గ్రామంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ గజమాలతో సత్కరించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ఎల్ఐసీలో ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. వీరి విజయానికి ప్రోత్సాహం అందించిన సిఎల్ఐఏ యేముల శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి జవహర్‌రెడ్డి, బైకని అనిల్, మాస అనిల్ తదితరులు ఉన్నారు.



## రాజీమార్గం ద్వారానే కేసుల పరిష్కారం

**వేములవాడ, ప్రభాతవార్త :**

రాజీమార్గం ద్వారానే కేసుల పరిష్కారం అవుతాయని సీనియర్ సివిల్ జడ్జి సత్తు రవీందర్ అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం




వేములవాడ కోర్టులో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నచిన్న గొడవలతో కోర్టుల చుట్టూ తిరుగుతూ తమ అమూల్యమైన సమయాన్ని వృథా చేసుకోవద్దని, రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. జూనియర్ సివిల్ జడ్జి ప్రతీక్ సిహాగ్ మాట్లాడుతూ వేములవాడ కోర్టు పరిధిలో మొత్తం 2 వేల కేసులకు లోక్ అదాలత్‌లో పరిష్కారం లభించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో లోక్ అదాలత్ మెంబర్లు రామరాజు, నాగుల సత్యనారాయణ, నక్క దివాకర్, అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు వేముల సుధాకర్‌రెడ్డి, అడ్వకేట్లు, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన మార్కెట్ కమిటీ చైర్మన్లు

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ, రుద్రంగి నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌లుగా



నియామకమైన మిర్యాల ప్రభాకర్‌రావు, అనుగుల శ్రీనివాస్‌లు శనివారం హైదరాబాద్‌లో వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు. వారి వెంట కోనరావుపేట మండల పార్టీ అధ్యక్షులు మల్యాల దేవయ్య, రుద్రంగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నాల శ్రీనివాస్, సెస్ మాజీ డైరెక్టర్ తిరుపతి, కొలనూరు పాక్స్ డైరెక్టర్ నాగిరెడ్డి ఉన్నారు.

## ఎదురెదురుగా కార్లు ఢీ....

**- పలువురికి గాయాలు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఒకదానికొకటి ఢీకొన్న సంఘటన శనివారం మధ్యాహ్నం మండలంలోని సారంపెల్లి గ్రామంలో సిరిసిల్ల-సిద్దిపేట ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే సిరిసిల్ల నుండి సిద్దిపేట వెళ్తున్న మారుతి సుజుకి ఆల్టో 800 టిఎస్23ఏ0618 కారు, గజ్వేల్ నుండి వేములవాడకు కుటుంబ సమేతంగా వస్తున్న టిఎస్10ఈసీ6111 అనే మహేంద్ర జైలో కారును ఢీకొనగా జైలో కారులో ప్రయాణిస్తున్న 12 మందిలో ఐదుగురికి స్వల్ప గాయాలు కాగా సిద్దిపేటవైపు ఆల్టో 800 కారులో ప్రయాణిస్తున్న డ్రైవర్‌కు కాలికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి క్షతగాత్రులను సిరిసిల్ల సివిల్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.



## అనాథ శవానికి అంతిమ దహన సంస్కారాలు

### - మానవత్వాన్ని చాటుకున్న సామాజిక కార్యకర్తలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

అన్నీ తామై ఒక అనాథ శవానికి అంతిమ దహనసంస్కారాలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు మన జనగామ జిల్లాకేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్తలు... వివరాలు ఇలా ఉన్నాయి.. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలకేంద్రంలోని ఒక హోటల్‌లో పనిచేస్తూ మానసికవృద్ధి చెందని తన కుమారుడితో కలిసి గజ్జి దత్తు(66) అనే వృద్ధుడు జీవనోపాధితో కాలంగడుపుతున్నాడు. అనారోగ్య కారణాలతో జనగామ జిల్లాకేంద్రంలోని జిల్లా ఆస్పత్రిలో కొన్నిరోజులుగా చికిత్స పొందుతూ గజ్జి దత్తు మరణించడంతో నిస్సహాయస్థితిలో ఉన్న కుమారుడు అతనికి ఎవరూ లేకపోవడంతో జరిగిన విషయం తెలుసుకున్న జిల్లాకు చెందిన మల్లిగారి



రాజుతో సామాజిక కార్యకర్తలు బిజ్జాల నవీన్, గండినాగరాజు, దురుశెట్టి రాకేష్‌లు ఆంబులెన్స్‌ను అందించి ముందుండి పాడెమోసి సాంప్రదాయ పద్ధతుల మధ్య దత్తు కుమారుడితో దహన సంస్కారాలు నిర్వహించారు. దహనసంస్కారాలు నిర్వహించేందుకుముందుకు వచ్చి మానవత్వాన్ని చాటుకున్న మల్లిగారి రాజు తదితరులను ప్రజలు అభినందించారు.

## రాష్ట్రస్థాయి సెమినార్‌ను జయప్రదం చేయండి

*లింగాలఘణపురం, నవంబరు12 ప్రభాతవార్త :*

పేదలు అనేక దశాబ్దాలుగా పోరాటం చేసి సాధించుకున్న గ్రామీణ ఉపాధిహామీ చట్టం, అది ఎదుర్కొంటున్న సవాళ్లపై నవంబరు 15వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరుగుతున్న రాష్ట్రస్థాయి సెమినార్‌ను జయప్రదం చేయాలని శనివారం లింగాలఘణపురం మండలకేంద్రంలో సంఘం మండల కార్యదర్శి మబ్బు వెంకటేశ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ చట్టానికి కేటాయింపులు తగ్గించి కొత్త కొత్త నిబంధనలు చేర్చడంవల్ల క్రమంగా పేదలకు దూరం చేయాలనే దుర్బుద్ధి కలిగి ఉందని విమర్శించారు. గత నాలుగునెలలుగా పెండింగ్ బిల్లులు ఇవ్వడం లేదని, మెటీరియల్ కాంపోనెంట్ పెంచడం వల్ల కూలీలకు ఈ పనిలో రాబడి తగ్గిందని అన్నారు. సుప్రీంకోర్టు చెప్పినట్లు కనీస వేతనాల చట్టప్రకారం అన్నిరాష్ట్రాలలో రోజుకూలీ రూ.600 అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కేరళలో దినకూలీ రూ.600సాధ్యమైనప్పుడు మనరాష్ట్రంలో ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. సెమినార్‌కు కేరళ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి జైబి.రాజేష్, తెలంగాణ రాష్ట్రమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరవుతున్నారని, ఈ సెమినార్‌ను జయప్రదం చేయడానికి అందరు కదలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మబ్బు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## గవర్నర్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం

### - తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం మోడీకి ఇష్టంలేదు
### - రాష్ట్రంలో బీజేపీనాయకులు చవటదద్దమ్మలు
### - ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు12 ప్రభాతవార్త :*

పలురాష్ట్రాలలోని గవర్నర్లు బీజేపీ ప్రభుత్వానికి తాబేదారులుగా, కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్సీ కడియంశ్రీహరి ఆరోపించారు. శనివారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్‌రాష్ట్ర ఉపాధ్యక్షుడు, టీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా నాయకులు బెలిదె వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాటా డారు. ప్రధాని మోడీ రాష్ట్రానికి వస్తున్నాడంటే రాష్ట్రంలో ఉత్సాహభరితంగా స్వాగతం పలకాలి. కానీ గత ఎనిమిదేళ్ల నుంచి బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక విధానాలకు రాష్ట్ర ప్రజలు మోడీ రాకను బహిష్కరించారన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఉన్నాయా అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర సమస్యలపై మోడీకి పలుమార్లు వినతిపత్రాలు ఇస్తే ఏ ఒక్క సమస్యకూడా తీర్చలేదన్నారు. రాష్ట్రాల విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. ఏపీ రాష్ట్రానికి పెద్దమొత్తంలో ఆర్థికసాయం చేసి పోలవరం ప్రాజెక్టును జాతీయహోదా కల్పించిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టుకు, పాలమూరు ఎత్తిపోతలకుజాతీయ హోదా ఎందుకు కల్పించడం లేదని మండిపడ్డారు. కేంద్రం మెడలువంచి రాష్ట్రానికి ములుగులో గిరిజన యూనివర్సిటీ, కాజీపేటకు కోచ్‌ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కుఫ్యాక్టరీ తీసుకరాలేని బీజేపీ నాయకులు చవటదద్దమ్మలన్నారు. దమ్ముంటే ఈ మూడింటిని తెలంగాణకు తీసుకరావాలని సవాల్ విసిరారు. మోడీకి లొంగని వారిపై ఐటీదాడులు, ఈడీదాడులు చేయించి కేసులు పెట్టడం జరుగుతుందని, మోడీ పంచన చేరిన వారికి కేసులు ఎత్తివేసే నీచపు సంస్కృతికి దిగజారుతున్న బీజేపీ ప్రభుత్వం వ్యవహారాన్ని రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. అనంతరం నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన 45మంది లబ్ధిదారులకు 20లక్షల 59వేల విలువగల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కడియం శ్రీహరి అందచేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడినడ, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి, ఉపాధ్యక్షులు అనుమాల మల్లేశం, సర్పంచ్ గాదె చంద్రయ్య, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, ఎడ్ల వెంకటస్వామి, జిల్లానాయకులు రాపోలు మధుసూదన్‌రెడినడ, బూర్ల శంకర్, నీలగట్టయ్య, ఎలమకంటి నాగరాజు, రాజేష్‌నాయక్, కోతిరాములు, ఐలోని సుధాకర్ పాల్గొన్నారు.




## సమాజానికి మోడీ క్షమాపణ చెప్పాలి

### -మోడీ గోబ్యాక్ నిరసనలు..

*జనగామ టౌన్, నవంబరు12 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వస్తున్న ప్రధాని నరేంద్రమోడీ గోబ్యాక్ అని పలు ప్రధాన కూడళ్లలో నల్లజెండాలు ఎగురవేసి నిరసన తెలిపారు. శనివారం సీపీఐ, బీసీ హక్కుల సాధన సమితి, ఏఐటీయుసీ, హమాలీ యూనియన్‌ల ఆధ్వర్యంలో సంజయ్‌నగర్ చమన్, హమాలీ భవనం జిల్లా పార్టీకార్యాలయం, నెహ్రూపార్కు, అంబేద్కర్‌నగర్ వరకు నిరసన తెలుపుతుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విడుదల చేశారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగళపల్లి జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టంలోపేర్కొన్న హామీలను అమలు చేయకుండా రాజ్యాంగసంస్థలైన సీబీఐ, ఈడీ, ఎలక్షన్ కమిషన్ తదితర వాటిని దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వాలను కూల్చివేయడం, ప్రభుత్వ రంగాలను సింగరేణి, బ్యాంక్‌లు, ఎల్‌ఐసీ,బీఎస్‌ఎన్‌ఎల్ తదితర వాటిని చౌకగా అమ్ముతూ దేశాన్ని దివాలు తీస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే తెలంగాణలో మళ్లీ అడుగుపెట్టకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదిసాయన్న, సొప్పరి సోమయ్య, మోతెశ్రీశైలం, గుర్రం మధు, దర్శనం వెంకటేశ్, నాగరాజు పాల్గొన్నారు.

**-జఫర్‌గడ్‌లో..:**

తెలంగాణ ప్రజలకు మోడీ క్షమాపణ చెప్పిన తరువాతనే రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి రాపర్తిసోమయ్య అన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండలంలో సీపీఎం ఆధ్వరనయంలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ధర్నా నిర్వహించి నల్లబ్యాడ్జీలతోనిరసన తెలిపారు. ఇప్పటికైనా కేంద్రం రాష్ట్రాల హక్కులను ఫెడరల్ వ్యవస్థనునిర్వీర్య పరిచే విధానాలను వెనక్కి తీసుకోవాలని విమర్శించారు. కార్యక్రమంలో కాట సుధాకర్, వెంకన్న, లక్ష్మీ, రజిత, భాసనకర్, లక్ష్మీనర్సయ్య, సాయిలు, రాజమ్మ, పరశురాములు, రాజు పాల్గొన్నారు.



## రైతులు మధ్యదళారులను ఆశ్రయించవద్దు

### -ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు12 ప్రభాతవార్త :*

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్నివసతులు కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య తెలిపారు. శనివారం మండలంలోని పామునూరు గ్రామంలో అలాగే డివిజన్‌కేంద్రంలోని ఐకేపీ మహిళ సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని రైతుల కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అలాగే రైతులు మధ్య దళారులు, మిల్లర్ల చేతులలో మోసపోవద్దనే సంకల్పంతో ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ధాన్యాన్ని కొనమని చేతులు ఎత్తివేయడం జరిగిందని, రాష్ట్రానికి 3వేల కోట్ల నష్టం వాటిల్లినా కూడా సీఎం కేసీఆర్ రైతుపండించిన పంటకు క్వింటాకు ఏ1గ్రేడ్‌కు రూ.2060, కామన్‌గ్రేడ్‌కు రూ.2040మద్దతు ధరతో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు తమ వనయవసాయ క్షేత్రం వద్దనే ధాన్యాన్ని ఆరబెట్టి శుభ్రం చేసుకుని 17శాతం లోపు ఉన్నటువంటి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు. కాంట చేసినధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని 41కిలోకంటే ఒక్కకిలో కూడా ఎక్కువ తూకం వేయరాదని నిర్వాహకులకు సూచించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య ధాన్యం బస్తాను మోసి రైతు అవతారమెత్తారు. కార్యక్రమంలో మార్కెట్‌చైర్మన్ గుజ్జరి రాజు, సర్పంచ్ కోతి రేణుక రాములు, తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీ ఇనుగాల రజిత రాజిరెడినడ, మార్కెట్ వైస్‌చైర్మన్ చల్ల చందర్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి చంద్రన్‌కుమార్, ఏఈవోలు ప్రతిభ, రేష్మ, ఏపీఎం కవిత రైతులు పాల్గొన్నారు.



# 10శాతం రిజర్వేషన్‌పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై పున సమీక్ష చేయాలి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ 10శాతం రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై పున : సమీక్ష చేయాలని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లూరి భూమన్న అన్నారు. శనివారం తలమడుగు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై ఉన్నటువంటి ఆదాయం ఎనిమిది లక్షలు వరకు ఉన్న వారిని పేదవారిగా గుర్తించడం చాలా బాధాకరమన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు అయితే లక్షా యాభై వేల ఆదాయం మాత్రమే అడుగుతారు మరి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై ఎనిమిది లక్షల ఆదాయం వరకు చూపించడం ఎంత వరకు సమంజసమన్నారు. ఈకార్య క్రమంలో జిల్లా అధ్యక్షులు అల్లూరి భూమన్న, అసోసి యేషన్ అధ్యక్షులు స్వామి, భాస్కర్ శంకర్, శశికాంత్, నేతుల గంగన్న, మాల సంక్షేమ మండల అధ్యక్షులు పొచ్చన్న, కిరణ్ కుమార్, మున్న, చంటి, చెన్నై, ప్రధాన కార్యదర్శి హర్ష రమేశ్ బోయిన పల్లి నర్సింలు, లింగాల రాకేశ్, హర్ష రమేశ్, సూరం ఆనంద్, ప్రశాంత్, సూర్యప్రకాష్, వెంకటేష్, హరీశ్; నారాయణ, రాములు, రాకేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తాం

**బోథ్, ప్రభాతవార్త:**



బోథ్ నియోజక వర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు వన్నెల అశోక్ చేపట్టిన గడప గడపకు కాంగ్రెస్ అనే కార్యక్రమంలో భాగంగా బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామంలో విశేష స్పందన లభించింది. కాంగ్రెస్ నాయకులు గడప గడపకు తిరుగుతూ ప్రజలతో ముచ్చటించగా, తమ సమస్యల గురించి వారు పడుతున్న అవస్థల గురించి తెలిపారు. ఈసందర్భంగా టీపీసీసీ సభ్యులు వన్నెల అశోక్ మాట్లాడుతూ మేము చేపట్టిన ఈ గడప గడపకు కాంగ్రెస్ అనే కార్యక్రమానికి గ్రామాలలో విశేషంగా స్పందన వస్తుందని, ప్రజలు టీఆర్ఎస్ ప్రభుత్వం పట్ల అసంతృప్తితో ఉన్నారని, ఏదైనా అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని, రానున్న ఎన్నికల్లో కచ్చితంగా ప్రజలందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లెపూల సత్యనారాయణ, మల్లేష్, శ్రీకాంత్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిర్యానికి నూతన అంబులెన్స్ సేవలు ప్రారంభం

## అంబులెన్స్ సేవలను ప్రారంభిస్తున్న అధికారులు

**తిర్యాని,ప్రభాతవార్త:**



తిర్యాని మండలానికి నూతన అంబులెన్స్ సేవలను శనివారం అధికారులు ప్రారంభించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభాకర్ రెడ్డి అంబులెన్స్‌కు పచ్చజెండా ఊపి సేవలను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ వారిచే బహుకరించిన అంబులెన్స్ వాహనాన్ని 108సంస్థకు అనుసంధానం చేయడంతో పాటు అనుమతులు పొందడం జరిగిందన్నారు. ఈ పనుల పూర్తికి 108 ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్ ఎంతో కృషి చేశారన్నారు. అనంతరం 108 ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్ మాట్లాడుతూ ఈ నూతన వాహన సేవలను తిర్యాని మండల ప్రజలు అత్యవసర సమాయాల్లో వాడుకుంటూ సేవలను సద్వినియేగం చేసుకోవాలన్నారు. అలాగే సిబ్బంది ఎల్లవేళల అందు బాటులో ఉండి ప్రజలకు సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 108 ఆసిఫాబాద్ ,కాగజ్‌నగర్ డివిజన్ కోఆర్డినేటర్‌లు విఘ్నేశ్వర్, సతీష్,సిబ్బంది బత్తుల సంపత్,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైను సన్మానించిన గ్రామస్తులు

**నేరడిగొండ, ప్రభాతవార్త:**



మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సాయన్నను శనివారం రోల్ మామడ గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ అర్క యాదవ్‌రావు, పూజారి ఆత్రం భీంరావు, గ్రామ పెద్దలు అర్క రాందాస్, అర్క యాదవ్‌రావు, మడావి బాబురావు, అర్క వేమన్‌రావు, అర్క జుగాదిరావ్, తొడసం రాములు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు జరగకుండా చూడాలి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



బాల్య వివాహాలు జరగకుండా చూడాలని మండల కో ఆర్డినేటర్ ప్రవీణ కుమార్ అన్నారు. శనివారం వడ్గవ్ గ్రామంలో మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విలేజ్ లెవల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు బడీడు పిల్లలను బడిలో చేర్పించేలా అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పిల్లలను పనిలో పెట్టుకోవడ నేరమని, బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చిన్ను, ఉప సర్పంచ్ సురేష్, మహిత సభ్యులు స్వామి, సుజాత, పావని పాల్గొన్నారు.

## బాసర ఆర్టీయూకేటిలో అన్ని విభాగాలలో సమస్యలన్నీ పరిష్కరిస్తాం

**బాసర,ప్రభాతవార్త :**



బాసర ఆర్టీయూకేటిలో నెలకొన్న సమస్యలన్నింటిని దశలవారిగా పరిష్కరిస్తామని ఇంచార్జి ఉప కులపతి వెంకట రమణ అన్నారు. ఆర్టీయూ కేటిలో ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడుతూ పీయూసి విద్యార్థులకు ఈ సంవత్సరం నుండి సెమిస్టర్ పరీక్షలను రద్దుచేసి సంవత్సరంలో ఒకేసారి ఎగ్జామ్స్ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థుల వసతి గృహాల్లో వేడినీటి సౌకర్యం కల్పిస్తామని, పూర్వ విద్యార్థులు ఇబ్బందులు పడకుండా వీసి షటిల్ అనే వెబ్ సైట్‌లో ఫీజులు చెల్లించి పలు ధృవీకరణ పత్రాలను దరఖాస్తులు చేసుకునేందుకు వీలు కల్పించామని తెలిపారు. మంత్రి కేటీఆర్ సూచనల మేరకు కళాశాలలో పీయూసి విద్యార్థులందరికి 2,200 ల్యాప్‌టాప్‌లు, మిగితా వారి కోసం వెయ్యి డెస్కటాప్‌లను త్వరలో అందజేస్తామని చెప్పారు. 1000 కంప్యూటర్‌లతో కొత్త ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భోజన శాలలకు ప్రస్తుతం మరమ్మతులు చేయిస్తున్నామని త్వరలో టెండర్లను పిలిచి నూతన నిర్వాహకులకు అప్పగిస్తామని అన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ సతీష్‌కుఆర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## యువత భవిష్యత్తు విషయంలో బీజేపీ విఫలం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



ఉమ్మడి జిల్లా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిపై జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం గాలి మాటలు మానుకొని తెలంగాణ రాష్ట్రంలోని యువతకు మోసపూరిత మాటలు చెప్పి యువత ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుందని టీఆర్ఎస్‌వీ యూత్ పట్టణ అధ్యక్షులు బుట్టి శివకుమార్ అన్నారు. శనివారం తెలంగాణలో మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ ఉమ్మడి జిల్లా యువజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ తల్లి చౌక్‌లో మోడీ గో బ్యాక్ అంటూ నల్ల బ్యాడ్జీలు నల్ల బెలుల్లను ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్, సాయి, మహకల్ అజయ్, రఘు, రాజేష్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా అరెస్ట్ చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



ప్రధాన మోడీ పర్యటన సందర్భంగా సీపీఎం పార్టీ నాయకుల అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని, అక్రమంగా అరెస్ట్ చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని సీపీఎం పార్టీ నాయకులు అన్నారు. శనివారం కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రధాని మోడీ పర్యటనను అడ్డుకోవాలన్నారు. ఇందులో భాగంగా శనివారం సీపీఎం నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల్ని మెజార్టీ మైనార్టీ పేరా చిలుస్తూ రాజకీయ లబ్ది పొంది కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపైన ప్రజలందరూ ఐక్య పోరాటలకు సిద్ధం కావాలని సీపీఎం నాయకులు మల్లేష్ పేర్కొన్నారు.

## కరెంట్ షాక్‌తో గేదె మృతి

**ముథోల్,ప్రభాతవార్త :**



ముథోల్ మండలంలోని తరోడ గ్రామానికి చెందిన టోక్రే ప్రకాష్ అనే రైతుకు సంబంధించిన గేదె శనివారం రోజున విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద ప్రమాదవశాత్తు కరెంటుషాక్ తగిలి మృతి చెందింది. గేదే విపుల దాదాపు రూ. 60 వేలు ఉంటుందని రైతులు పేర్కొన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆదుకోవాలని రైతు కోరారు.

## పీహెచ్‌డికి వెళ్లిన అధ్యాపకులకు మెమోలు జారీ

**బాసర,ప్రభాతవార్త :**

బాసర ట్రిపుల్ ఐటీలో పనిచేస్తున్న రెగ్యూలర్ అధ్యాపకులు తొమ్మిది మంది నిబంధనలకు విరుద్ధంగా పీహెచ్‌డి చేసేందుకు వెళ్లి వేతనం తీసుకుంటున్నారని గత నెలలో పత్రికలో ఓ కథనం ప్రచురితమైంది. దీంతో సర్పందించిన అధికారులు తొమ్మిది మంది రెగ్యులర్ అధ్యాపకులకు శ్రీముఖాలు జారీ చేశామని ఇంచార్జి ఉపకులపతి వెంకటరమణ పేఒర్కన్నారు. అందులో నలుగురు అధ్యాపకులు విధుల్లో చేరాని మిగిలిన వారు సెలవులపై వెళ్లరన్నారు.

## ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### .. ఎమ్మెల్యేకోనేరు కోనప్ప

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలం అందవెల్లి పెద్దవాగుపై నిర్మించిన తాత్కాలిక బ్రిడ్జిని శనివారం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందవెల్లి బ్రిడ్జిపై నుండి రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఇబ్బందులు దృష్ట్యా పైపులు వేసి తాత్కాలికంగా వంతెన నిర్మించినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే వెంట కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, సర్పంచ్ గంగన్న, అధికారులు, నాయకులు, తదిరులు ఉన్నారు.

## ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన సుతారి ఎల్లయ్య(38) ముంబయిలో సినిమా షూటింగ్‌లలో కార్మికునిగా పనిచేస్తుండగా రెండు నెలల క్రితం షూటింగ్ పనుల్లో ఉండగా అకస్మాత్తుగా రెండంతస్థుల బిల్డింగ్ నుండి జారి పడడంతో రెండు చేతులు కాళ్లు విరిగాయి. వైద్యం కోసం చేతిలో ఉన్న డబ్బులు అన్ని ఖర్చు చేయడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆపరేషన్ కోసం మరింత ఆర్థికసాయం కావాలని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదనతో తెలిపారు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్యం కోసం దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నాడు. ఎల్లయ్య దీనగాథను చూసిన ఇదే గ్రామానికి చెందిన ఎన్నారై గోలి నర్సయ్య రూపాయలు ఐదువేల ఆర్థికసాయాన్ని శనివారం ఎల్లయ్యకు అందజేశారు.

## రాజన్నను దర్శించుకున్న మాజీ సీబీఐ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ

వేములవాడ, ప్రభాతవార్త :




వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని శనివారం మాజీ సీబీఐ డైరెక్టర్, ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించగా, ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదం అందజేశారు.

## కేంద్రం రైతుల పక్షపాతి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడు చెర్ల మురళి పేర్కొన్నారు. శనివారం ప్రధానమంత్రి మోడీ బహిరంగ సభకు ఆసిఫాబాద్ నుండి బీజేపి నాయకులు బయల్దేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు గతంలో యూరియా కోసం రాత్రిబవళ్లు క్యూలైన్‌లో నిల్చునే వారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని రైతులను దృష్టిలో ఉంచుకుని వారి అభివృద్ధి కోసం ఎరువు కర్మాగారాన్ని పునరుద్ధరించి జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. దీనిపై టీఆర్ఎస్, సీపీఐ,సీపీఎం నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. త్వరలోనే రైతులు,ప్రజలు వారికి బుద్ధిచెప్పే రోజులు దగ్గర్లో ఉన్నాయని అన్నారు. బయల్దేరిన వారిలో బీజేపి నాయకులు వందన, సత్యనారాయణ, తిరుపతి, తదితరులు ఉన్నారు.

## టిబి పేషెంట్ల దత్తత

### - ప్రతినెలా నిత్యావసర సరుకుల పంపిణీ

సిరిసిల్ల, ప్రభాతవార్త:




రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారుల సూచన ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఐఎంఎ డాక్టర్స్ జిల్లాలోని 280 మంది టీబీ పేషెంట్స్‌ను దత్తత తీసుకున్నారు. ఇందులో భాగంగా సిరిసిల్ల పట్టణంలో అమృత హాస్పిటల్ డాక్టర్ జి.సురేంద్రబాబు స్థానిక కౌన్సిలర్ ఆకుల చిన్న సమక్షంలో ఐదు మంది పేషెంట్స్‌కి నెలకు సరిపడా బియ్యం 3 కేజీలు, పప్పులు 1.5 కేజీలు, నూనె 500ఎంఎల్, గుడ్లు 30, మిల్క్‌పౌడర్ 1 కేజీ, పల్లీలు కేజీ అందించారు. ఈ కార్యక్రమంలో డిపిపిఎం బిగేందర్, ఎస్టీఎస్ జెత్య, టిబిహెచ్‌వి సంతోష్ కుమార్, అమృత చిల్డ్రన్ హాస్పిటల్ యాజమానయం అతికం రఘు, కృష్ణ, కరుణాకర్, శ్రీధర్ పాల్గొన్నారు.

## ఆధ్యగోలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

వేములవాడ, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు 200 కంపెనీలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి జాబ్ మేళాను ఆధ్య గోలి ఫౌండేషన్ నిర్వహించడం గొప్ప విషయమని మాజీ సీబీఐ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. రాజన్న సిరిసిల్ల వేములవాడ పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఆధ్యగోలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, ఫౌండేషన్ చైర్మన్ గోలి మోహన్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలలో అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## బిఎన్ఆర్‌కెఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

మామునూర్ నవంబర్ 12ప్రభాతవార్త:

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ చిలువేరు రాజేందర్ సమక్షంలో ఏర్పాటు చేసి ఊకల్ గ్రామ నూతన కమిటీ సమావేశానికి రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం బిఎన్ఆర్‌కెఎస్ అండగా ఉంటుందని సంపత్ అన్నారు. అలిగే గ్రామ కమిటీలు కూడా కార్మికుల ఐక్యత ను బలపరుస్తుంధని తెలిపారు. అనంతరం బిఎన్ఆర్‌కెఎస్ గ్రామ నూతన కమిటీ అధ్యక్షుడు గా బోనాల కొమురయ్య, ఉపాధ్యాక్షుడి గా లక్క సారంగం, ప్రధాన కార్యదర్శిగా ఇప్ప శ్రీను, కోశాధికారి మండల బిక్షపతి, ప్రచార కార్యదర్శి బోనాల మహేందర్ కమిటీకి కావాల్సిన సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కృష్ణ, జూవేద్ కార్మకులు తదితరులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## రాజీమార్గమే రాజమార్గం

ఆసిఫాబాద్,ప్రభాతవార్త :



రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో పాల్గొని రాజీద్వారా కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షిదారులు రాజీతో కలిసి మెలిసి సంతోషంగా జీవించవచ్చని తెలిపారు. ఈ విధంగా రాజీ చేసుకోవడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. కక్షిదారులు రాజీ కుదుర్చుకున్నట్లయితే హైకోర్టుకు అప్పీలు చేసుకునే అవకాశం ఉండదని సూచించారు. కక్షిదారులు రాజీ పడడం ద్వారా 717 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వెంకటేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఉమా మహేశ్వరి, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి నరహరి, సీనియర్ న్యాయవాదులు టి. సురేష్,యం.సురేష్,జగన్మోహన్‌రావు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసాద్, న్యాయవాదులు రాజీవ్‌రెడ్డి, చంద్రకుమార్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మిడ్‌లేవల్ హెల్త్ ప్రొవైడర్ పోస్టుల మెరిట్ జాబితా విడుదల

ఆసిపాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లలో మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్ పోస్టుల నియామకానికి నేషనల్ హెల్త్ మిషన్ కింద కాంట్రాక్టు ప్రాతిపదికన అర్హులైన అభ్యర్థులు మెరిట్ జాబితాను విడుదల చేసినట్లు డీఎంహెచ్‌ఓ ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెరిట్ జాబితాను 1:3 ప్రాతిపాదికన ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ జాబితాను జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయ నోటీసు బోర్డుతో పాటు అధికారిక వెబ్‌సైట్‌లో పొందపర్చబడిందన్నారు. ఈ మెరిట్ జాబితాలో ఉన్న అభ్యర్థులు ఈనెల 14న తమ సర్టిఫికెట్లతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హాజరు కావాలన్నారు.

## ఎమ్మెల్యే నిత్యాన్నదాన సత్రంలో భజన కార్యక్రమం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నిత్యానదాన సత్రంలో శనివారం భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ముద్దెనహళ్లి, కర్ణాటక కాగజ్‌నగర్ వారి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 97వ జయంతిని పురస్కరించుకుని భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేని, భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ పర్యటనను విరమించుకోవాలి

**గార్ల, నవంబర్12 (ప్రభాతవార్త):**
ప్రధానమంత్రి నరేంద్రమోడి తెలంగాణ పర్యటను వెంటనే విరమించుకోవాలని సిపిఐ, సిపిఎం మండల కమిటి డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ, సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో తెల ంగాణ పర్యటనను వ్యతిరేకిస్తు మోడి గోబ్యాక్ అంటు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతు రాష్ట్రాలకు ఇచ్చిన విభజన హామీ, బయ్యారంలో ఉక్కుపరిశ్రమ, కాజీపేట కోచ్‌ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ మంజూరు ఊసేలేకుండా చేశారన్నారు. నిత్యవసర ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయని నియంత్రి ంచడంలో చర్యలు చేపట్టక ప్రజలపై మరింత భారం మోపుతున్నారని విచారం వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులను కార్పోరేట్ సంస్థలకు తాకట్టు పెట్టాలని చూస్తున్న మోడి తెలంగాణకు రావద్దని పర్యటనను రద్దుచేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనిరసన కార్యక్రమంలో నాయకులు భూక్య హరినాయక్, మెదరమెట్ల గిరిప్రసాద్, జంపాల వెంకన్న, మాగం లోకేష్, అలవాల సత్యవతి, రామకృష్ణ, కుంట రామకృష్ణ, శాంతికుమార్, సంగు నాగరాజు, తదితరులున్నారు.

**నల్లబెలూన్‌లతో నిరసన:**
గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, మోడి గోబ్యాక్ అంటు తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నల్లబెలూన్లతో నిరసన వ్యక్తం చేశారు. అటవీసంరక్షణ నియమాలు 2022బిల్లును ఉపసంహరి ంచుకోవాలని, దేశంలో గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం 10శాతంకు రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేశారు.




## ద్విచక్రవాహనాలు ఢీ-గాయాలు

**కేసముద్రం, నవంబర్ 12, (ప్రభాతవార్త**
రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొని వాటిపై ప్రయాణిస్తున్న



వారికి గాయాలైన సంఘటన మండలంలోని విలేజ్ కేసముద్రంలో శనివారం జరిగింది. ముత్యాలమ్మతండాకు చెందిన జాటోతు బాలాజీ, జాటోతు మంగీలాల్ ద్విచక్రవాహనంపై వారి తండాకు వెళుతుండగా నెక్కొండ నుండి కేసముద్రంకు వెళుతున్న తీగలవేణి గ్రామానికి చెందిన వంశి బాల్‌రెడ్డి ద్విచక్రవాహనం విలేజ్ కేసుముద్రంలోని దర్గా వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో బాలాజీ తలకు గాయాలు కాగా అతడిని ఆసుపత్రికి తరలించారని, మిగిలిన వారికి కూడా స్వల్పగాయాలయ్యాయని గ్రామస్తులు తెలిపారు.

## దేశాన్ని కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతున్న మోదీ గో బ్యాక్

### - సిఐటియు జిల్లా కార్యదర్శి ఆకుల రాజు

**మహబూబాబాద్ రూరల్, నవంబర్ 12, (ప్రభాతవార్త):**
కేంద్రంలో 2వ సారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పోరేట్ సంస్థలకు దోచి పెడుతుందని




సిఐటియు జిల్లా కార్యదర్శి ఆకుల రాజు అన్నారు. శనివారం రామగుండానికి ప్రధాని నరేంద్ర మోడీ రావడంతో అందుకు నిరసనగా జిల్లా కేంద్రంలోని సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో నాయకులు గో బ్యాక్ మోడీ అంటూ నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కోటి ఉద్యోగాలు ఇస్తామని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామని చెప్పి, గత ఎనిమిదిన్నర సం။ కాలంలో ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ధరలు పెంచుకుంటూ పోతూ ప్రజలపై భారం వేశారన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మెట రాజమౌళి, కుర్ర మహేష్, కుమ్మరికుంట్ల నాగన్న, పాలబిందెల మల్లయ్య, తోట శ్రీనివాస్, ఉపేంద్ర, కళావతి, అనిత, ప్రవీణ్, యాకాంబ్రం, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సంఘాల వార్షిక మహసభకు హజరైన ఎమ్మెల్యే అరూరి

**మామునూర్ నవంబర్12(ప్రభాతవార్త):**
గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ మామునూర్ వీఎస్‌పీ, హెచ్‌ఆర్ఎస్ ఫంక్షన్‌హాళ్ళలో నిర్వహించిన 43,44వ డివిజన్ల పరిధిలోని నవక్రాంతి జ్యోతి మహిళా సమాఖ్య పరస్పర సహాయ సహకార పొదుపు పరపతి



సంఘాల వార్షిక మహసభలకు తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలు, పావలా వడ్డీ రుణాలను మహిళ సంఘాలు సద్వినియోగం చుసుకోవాలని సూచించారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు మండల మహిళా సమాఖ్య భవనాలు, ప్రతీ గ్రామంలో మహిళ భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మహిళ పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను శాశ్వత కొనుగోలు కేంద్రాలుగా అభివృద్ధి చేసి మహిళల ద్వారా అన్ని రకాల పంటలు కొనుగోలు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్లు, మహిళా సంఘం ప్రతి నిధులు, డివిజన్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వృకాస సెమినార్‌ను జయప్రదం చేయండి

**గార్ల, నవంబర్12 (ప్రభాతవార్త):**
ఈనెల15న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో వ్యవసాయ



కార్మికసంఘం ఆధ్వర్యంలో తలపెట్టనున్న సెమినార్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వృకాస జిల్లా నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు కోరారు. వృకాస సెమినార్‌ను జయప్రదం చేయాలని శనివారం స్థానికనెహ్రు సెంటర్‌లో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తు బడాకంపెనీలకు ప్రయోజనం చేకూరే విధంగా మోదిప్రభుత్వం సంస్కరణలు చేపడుతున్నారని ఆరోపించారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులపై అనేకమంది కూలీలు ఆధారపడి ఉన్నారని, వ్యవసాయరంగాన్ని ప్రోత్సహించకుండా కార్పోరేట్‌సంస్థలను ప్రోత్సహిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఉపాధిహామీ చట్టం అమలు-సవాళ్ళు అనేఅంశంపై జరుగనున్న సెమినార్‌లో అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంట రామకృష్ణ, నాయకులు భాగ్యలక్ష్మీ, ధనమ్మ, తదితరులున్నారు.

## ధరఖాస్తున్న చేసుకున్న అభ్యర్థులు కౌన్సిలింగ్‌కు హాజరు కావాలి

**మహబూబాబాద్, నవంబర్ 12, (ప్రభాతవార్త):**
ఇటీవల వైద్యారోగ్య శాఖలో వివిధ పోస్టులకు ధరఖాస్తున్న చేసుకున్న అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఈ నెల 14న ఉదయం 10 గం॥ల నుండి 12:30 ని॥ల వరకు కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి హరీష్ రాజ్ శనివారం ఒక ప్రకటన ద్వారా కోరారు. జిల్లా కేంద్రంలోని పత్తిపాక రోడ్డు ఐఎంఏ హాలులో అభ్యర్థులకు కౌన్సిలింగ్ ఉంటుందని అందుకు అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## వికలాంగులందరూ హాజరుకావాలి

**బయ్యారం నవంబరు 12 (ప్రభాతవార్త):**
ఈనెల 14న మండల కేంద్రంలో జరిగే విహెచ్పిఎస్ మండల సమావేశానికి మండలంలోని వికలాంగ సోదర సోదరి మణులు హాజరు కావాలని మండల అధ్యక్షుడు కొండ వెంకటేశ్వర్లు బైగల సహదేవుడు తెలిపారు . శనివారం మండల కేంద్రంలో జరిగిన మండల కమిటి సమావేశంలో వారు మాట్లాడుతూ వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరుతుందని ఈ సమావేశానికి యంఎస్‌పి జిల్లా కన్వీనర్ గుగ్గిళ్ల పీరయ్య,విహెచ్పిఎస్ జిల్లాఅధ్యక్షుడు చెలగల వెంకన్న , జిల్లావర్కింగ్ ప్రసిడెంట్ అబ్బూరి వినోద్,బయ్యారం మండల గౌరవ సలహాదారు బానోత్ గోపాల్‌నాయక్‌లు పాల్గొంటారని తెలిపారు.ఈ సమావేశంలో కొట్టం వెంకటేశ్వర్లు కాశమల్ల వీరస్వామి తదిత రులుపాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అరూరి

**హసన్ పర్తి నవంబర్ 12(ప్రభాతవార్త):**
రైతును రాజును చేయాలనే సంకల్పంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసిఆర్ కృషి చేస్తున్నారని తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. శనివారం వంగపహడ్ పాక్స్ కొనుగోలు కేంద్రాన్ని ఆత్మ జిల్లా చైర్మన్ కందుకూరి చంద్రమోహన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ రైతును రాజు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని అందుకే దేశంలో ఎకడ లేని విధంగా తెలంగాణ లో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వెల్లడించారు. రైతులకు తెలంగాణ ప్రభుత్వం 24 గంటలు కరేంటు ఉచితంగా ఇస్తుందని అన్నారు. మొదటి రకం వరి ధ్యానికి రూ. 2060 రెండవ రకానికి రూ. 2040చొప్పున ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాలో వేస్తుందని పేర్కొన్నారు. రైతుల మధ్య దళరులను నమ్మిమోసపోవద్దని ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. మార్కెట్లో ఏ పంటకు విలువ ఉందో తెలుసుకొని దానికి అనుగుణంగా పంటలు వేసుకోవాలని సూచించారు.



## ఎన్నికల హామీలను అమలు చేయని మోడీ

**మహబూబాబాద్ రూరల్, నవంబర్ 12, (ప్రభాతవార్త):**
గత ఎన్నికల్లో దేశ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేయవలసిన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తూ అమలు చేయలేదని సిపిఐ మండల కార్యదర్శి తండ సందీప్ అన్నారు. శనివారం మండలంలోని ముడుపుగల్ గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి రహదారిపై ఇచ్చిన హామీలను అమలు చేయలేదంటూ గో బ్యాక్ నరేంద్ర మోడీ అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పులగాని శ్రీనివాస్, తండ సతీష్, ఎల్లయ్య, జుజ్జూరి సాయి శేఖర్, తండ శ్రీనివాస్, తేజావత్ విజయ్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# పేదల ప్రగతి కాంగ్రెస్ హాయాంలోనే

## -ప్రజాధనం దుర్వినియోగం చేసిన తెరాస

## -ప్రజాబలంతో అధికారంలోకి వస్తాం

## -నేడు తాడ్వాయిలో ముఖ్యకార్యకర్తల సమావేశం

## -సభా ప్రాంగాణాన్ని పరిశీలించిన మండల కమిటీ

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ హాయాంలోనే పేదల ప్రగతి జరిగిందని తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అభిప్రాయ పడింది. శనివారం రోజున మండల కేంద్రంలో అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీ మాట్లాడుతూ .. ఆదివారం రోజున మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో కార్యకర్తలు, నాయకుల సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల వారీగా నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిదులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, పార్టీ శ్రేయోభిలాషులు తరలి రావాలని కోరారు. కార్యకర్తల సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి పిలుపుమేరకు మండల కేంద్రంలో ఈ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలానికి ముఖ్యపాత్ర పోషించనున్న వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నికను ఆదివారం ఎంపిక చేస్తామని తెలిపారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు అందరూ తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ హాయాంలోనే గ్రామాభివృద్ధి జరిగిందని, అన్ని వర్గాల ప్రజలకు ఈ విషయం తెలుసునని అన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది టిఆర్ఎస్ పార్టీనే అని అన్నారు. కేసిఆర్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం దగాకోర్ మాటలు చెప్తూ ప్రజలను మభ్య పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొల్లు దేవేందర్, తాడ్వాయి సర్పంచ్ ఇర్పా సునీల్‌దొర, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ హుస్సేన్, సీనియర్ నాయకులు కాకా సాంబయ్య, పీఏసీఎస్ చైర్మన్ తులి సంపత్‌గౌడ్, జాగ వెంకన్న, కాక రాజేందర్, సింగల్‌విండో డైరెక్టర్ యాణాల సిబ్బిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పీరాల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిరాల రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లూరి నాగార్జున, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ పోడి సతీష్‌కుమార్, రంగనబోయిన జగన్, బోషబోయిన రమేష్‌కుమార్, అలెం సాంబయ్య, మంకిడి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# తాగునీరు అనుకుని యాసిడ్ తాగిన వృద్ధుడు

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు12 ప్రభాతవార్త :*

తాగునీరు అనుకుని వృద్ధుడు యాసిడ్ తాగిన సంఘటన స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వేస్టేషన్‌లో శనివారం మధ్యాహ్నం జరిగింది. ఎస్ఐ శ్రావణ్‌కుమార్ కథనం ప్రకారం వర్ధన్నపేట మండలం దమ్మన్నపేటకు చెందిన ఎన్నమల్ల కొమురయ్య(65) అనే వృద్ధుడు హైదరాబాద్‌లోని తన కుమార్తె వద్దకు వెళ్లడానికి స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వేస్టేషన్‌కు వచ్చాడు. ఈ క్రమంలో స్టేషన్‌లో పారిశుధ్యకారినమకురాలుగా పనిచేస్తున్న చిల్పూరు మండలం పల్లగుట్ట గ్రామానికిచెందిన దారం ఈశ్వరి బాత్‌రూంలు శుభ్రంచేసే క్రమంలో పరిసర ప్రాంతంలో చెత్తాచెదారం తీస్తున్న తోటి పారిశుధ్య కార్మికులు పాము అని కేకలు వేయడంతో ఈశ్వరి యాసిడ్‌బాటిల్‌ను కుళాయికింద పెట్టి బయటకు పరుగులు తీసింది. ఈ సమయంలో దాహంతో ఉన్నటువంటి వృద్ధుడు నీళ్లు అనుకుని యాసిడ్‌ను కొద్దిగా తాగి తూలాడు. గమనించిన స్థానికులు స్థానికంగా వాహనాలు తనిఖీచేస్తున్న సీఐ రాఘవేందర్‌కు సమాచారం ఇవ్వగా సీఐ ఆదేశాల మేరకు ఎస్ఐ శ్రావణ్‌కుమార్ పోలీసు కారులో వృద్ధుడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సలహామేరకు సీఐ, ఎస్ఐ ఆదేశానుసారం 108వాహనాలు అందుబాటులో లేకపోవడంతో పోలీసులు రవిప్రసాద్, కుమారస్వామి ఆటోలో వృద్ధుడిని వరంగల్ ఎంజీఎంకు తరలించి మెరుగైన చికిత్స చేయించారు. దీంతో వృద్ధుడు ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాడు. చికిత్స పొందిన వృద్ధుడిని రైల్వేపోలీసులకు అప్పగించారు. మానవతా ధృకృథంతో సరైన సమయంలో వృద్ధుడుని ఎంజీఎంకు తరలించి ప్రాణాలు కాపాడిన పోలీసులను స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ ఖాజాపాషా, దేవరాజు పాల్గొన్నారు.



# పాగుళ్ళపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## ఏగ్రేడ్‌కు రూ.2060,బీగ్రేడ్‌కు రూ.2040

*కొత్తగూడ నవంబర్ 12 ప్రభాతవార్త*

మండలంలోని పొగుళ్ళపల్లి గ్రామంలోని పీఏసీఎస్ ఆద్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఓడిసిఎంఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం మ్యాచ్చర్ శాతం 17 ఉండే విదంగా వరిని ఎక్కువగా ఆరబోయాలని, తాలు లేకుండా తూర్పాల పట్టాలని, లేకుంటే రైస్ మిల్లర్లు ధాన్యంలో తాలు ఉందని, బస్తాకు 3,4 కిలోలు కటింగ్ చేసే దలారులు ఉన్నారని, అలా జరగకుండా ముందే మనం ధాన్యాన్ని తేమశాతం ఎక్కవగా లేకుండా చూడాలని, తద్వారా రైతులకు లాభం ఎక్కవగా ఉంటుందని. క్వింటాకు ఏ గ్రేడ్‌కు రూ. 2060, బి గ్రేడ్‌కు రూ. 2040చోప్పున ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు తమ యొక్క పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డుజిరాక్స్, ఏఓ, ఏఈఓ ధృవీకరణ పత్రం మరియు ఏదేని బ్యాంక్ ఖాతా పాస్‌బుక్ జిరాక్స్ తీసుకోని రావాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోసైటి అబ్జల్, డైరెక్టర్ కొమ్మణబోయిన వేణు, సురేష ్, నెహ్రూనాయక్, గ్రామపెద్ద మనిషి మల్లయ్య, హమాలి నాయకులు ఎల్లయ్య, సిఎ వెంకన్న, మొగిళి, రైతులు పాల్గొన్నారు.



# అన్నం అభినందన సభ విజయవంతం

*గార్ల, నవంబర్12 ప్రభాతవార్త:*

అన్నం పౌండేషన్ వ్యవస్థాపకులు అన్నం శ్రీనివాసరావును జన్మించిన గార్లగడ్డపై ఆత్మీయ ప్రజలు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అఖిలపక్షం కమిటి, జూనియర్ కళాశాల ఆద్వర్యంలో చేపట్టిన ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని అనుకున్న అంచనాను మించి ప్రేమాభిమానాలతో ఊరేగింపు కార్యక్రమం నుండి కళాశాలలో సన్మాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతానికి కృషి చేసిన ప్రతిఒక్కరికి అన్నం పౌరఘన సన్మాన నిర్వహన కమిటి కన్వినర్ బూడిద అరుణ్‌గౌడ్, మండల అఖిలపక్షం కమిటి కృతజ్ఞతలు తెలిపారు. సన్మానం తీర్మాణం నుండి సన్మాన కార్యక్రమం, స్థానికంగా స్వాగతాంజలిలో పాల్గొని ప్రధాన పురవీధుల గుండా అన్నంతో కలిసి నడిచి సన్మాన కార్యక్రమంలో విధిగా భాగస్వాములై ఘనంగా విజయవంతం చేశారని పెర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రముఖులు, పోలీస్‌సిబ్బంది, కళాశాల సిబ్బంది, వివిధ పాఠశాలలలోని ఉపాద్యాయ, విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అంగన్ వాడి, ఆశా కార్యకర్తలు, కులసంఘాలు, కవులు, రచయితలు, ఆర్థికంగా సహకరించిన దాతలకు ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



# ఈనెల 14న శ్రీభక్తమార్కండేశ్వరస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణవ్రతాలు

*జనగామ కల్చరల్, నవంబరు12 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని కళ్లెం రోడ్డులోగల శ్రీభక్త మార్కండేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 14వ తేదీ సోమవారం రోజున శ్రీ రమాసహిత సత్యనారాయణస్వామి వ్రతములు కలవు అని ఆలయ పూజారి రవి ఒకప్రకటనలో తెలియచేశారు. సోమవారం ఉదయం 9.30గంటలకు వ్రతములు కలవని, భక్తులు కార్యక్రమంలో పాల్గొనాలని, పూజా సామాగ్రి దేవాలయ కమిటీ వారు ఇవ్వడం జరుగుతుందని, రుసుముగా 516లు చెల్లించి కార్యక్రమంలో పాల్గొనే వారు మరిన్ని వివరాలకు ఆలయ పూజారి సెల్ నెంబర్ 9701775505ని సంప్రదించాలని తెలిపారు.



# రేపు సోమన్న ఆలయంలో సీల్డ్‌టెండర్ కం బహిరంగ వేలం

*పాలకుర్తి, నవంబరు12 ప్రభాతవార్త :*

పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈనెల 14న సోమవారం ఉదయం 11గంటలకు కొబ్బరికాయలు ఇతర పూజాద్రవ్యములు అమ్ముకునే హక్కు (అభిషేక పూజా సామాగ్రి, వాహనపూజా సామాగ్రి మినహాయించి) కొబ్బరిచిప్పలు పోగుచేసుకునే హక్కు సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో నందూరి రజనీకుమారి శనివారం ఒకప్రకటనలో తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి సాయం

*కేసముద్రం, నవంబర్ 12, ప్రభాతవార్త*

మండలంలోని ధన్నసరి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తుపాకు భుజంగచారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన పింగిలి రవీందర్ తన తండ్రి జ్ఞాపకార్థం నిత్యావసర సరుకులను ఉచితంగా అందజేసారు. భుజంగచారి కుటుంబ దీన స్థితిని చూసి రూ.3 వేల విలువైన బియ ్యం, కూరగాయలు, కిరాణ సామాగ్రి అందజేసినట్లు రవీందర్ తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సందీప్, యాకయ్య, వెంకన్న, సురేష్, నాగరాజు, రాము, భాస్కర్, కిరణ్, గోపి, విధుహాన్, పాల్గొన్నారు.



# ఎరువుల ఫ్యాక్టరీని అమ్మేందుకు కుట్ర

*కేసముద్రం, నవంబర్ 12, ప్రభాతవార్త*

రామగుండం ఎరువుల ఫా ్యక్టరీని ప్రైవేటు పరం చేసేందుకు కేంద్రం కుట్రలు పన్నుతున్నదని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సహాయ కార్యదర్శి మంద భాస ్కర్ ఆరోపించారు. ప్రధాని మోది రామగుండం రాకను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో శనివారం కేసముద్రంలో నల్లబ్యాడ్జీల ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రామగుండం ఫా ్యక్టరీని తిరిగి ప్రారంభించేందుకు మోడీ రావడం వెనక లోతైన కుట్ర దాగి ఉందని విమర్శించారు. అనేక ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టిన కేంద్రం ప్రజలను ఇబ్బందులు పెట్టడమే లక్ష్యంగా పని చేస్తున్నదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాసు సాయిచరణ్, వడ్డెబోయిన లక్ష్మినర్స య్య, పిన్నోజు బాలాచారి, భూక్య వీరన్న, జూకంటి రవి, రాజేందర్, నరముల యాకయ్య, నల్లగొండ వెంకన్న, చంద్రయ్య



# విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

అంతకు ముందు ఎన్నికల కమీషనర్ పార్ధసారధి జిల్లా కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారుఖీ, అదనపు కలెక్టర్ హేమాంత్ బోర్కడే, వైస్ చాన్సలర్ వెంకటరమణ, డైరెక్టర్ సతీష్‌కుమార్, ఏఎస్పి కిరణ్ ఖరేలు పూల మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. కమీషనర్ ఈ సందర్భంగా ఎకోపార్క్‌ను ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన గెస్ట్ హౌజ్‌ను సందర్శించి మొక్కలు నాటారు. అనంతరం ఆడిటోరియంలో విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని ముందుకు సాగాలన్నారు. మన లక్ష్యాన్ని చేరే వరకు ఎన్నిక ఆటంకాలు ఎదురైనా వాటిని ఎదుర్కొని, విమర్శలు పట్టించుకోకుండా లక్ష్యం దిశగా అడుగేయాలన్నారు. తాను కూడా చదివే రోజుల్లో ఎన్నో ఆటంకాలు వచ్చిన, ఇప్పుడున్నన్ని సదుపాయాలు అప్పుడు లేకపోయినా తెలుగు మాధ్యమంలోనే చదువుకుని సివిల్ సర్వీస్ ఉద్యోగం సాధించానని తెలిపారు. అంతే కాకుండా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి మధ్యే తిరుగుతూ, వారి మెదడుకి పని చెప్పేలా ప్రశ్నలు అడుగుతూ సరైన సమాధానం చెప్పిన వారికి బహుమతులు అందజేశారు. యువత నిరాశ నిస్పృహలను దరిచేరనివ్వకుండా గట్టి సంకల్పంతో ప్రయత్నించాలని ఆ ప్రయత్నానికి ఏకాగ్రత తోడైతే ఆశించిన లక్ష్యాన్ని సునాయాసంగా చేదించవచ్చిని అన్నారు.



చదువులో ముందుండడానికి పాటించవలసిన మెలకువలను అర్థవంతంగా ఆకట్టుకునే రీతిలో వివరిస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించారు. తన స్వీయ అనుభవాలను జోడించి పలు అంశాల పట్ల అవగాహన కల్పించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపారు. అనంతరం బాసర అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# మంత్రి కొప్పులను కలిసిన బుగ్గారం విడిసి నూతన కమిటీ

**- మంత్రి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాం**

**- విడిసి అధ్యక్షులు నక్క చంద్రమౌళి**

**బుగ్గారం,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో 37 సంఘాల ద్వారా గ్రామ అభివృద్ధి కమిటీని ఇటీవల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా, శనివారం రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కరీంనగర్ మంత్రి క్యాంపు కార్యాలయంలో కలవగా, ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఈ కమిటీ కృషి చేయాలని, ప్రజాసేవకు అంకితం కావాలని మంత్రి సూచించారు. అనంతరం విడిసి నూతన అధ్యక్షులు నక్క చంద్రమౌళి శనివారం విలేకరులతో మాట్లాడుతూ బుగ్గారం మండల కార్యాలయాల నిర్మాణ సాధనే ద్యేయంగా కృషి చేస్తామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరినీ, ప్రజాసంఘాలను, కుల సంఘాలను కలుపుకొని కలిసికట్టుగా బుగ్గారం గ్రామ అభివృద్ధికి పాటుపడుతామని తెలిపారు. మంత్రి కొప్పుల సహకారంతో మండలంలోని, గ్రామాల్లోని ఇతర ప్రజాప్రతినిధుల అండదండాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి, బుగ్గారం అభివృద్ధికి పాటుపడుతామని అన్నారు. ఈ



కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్దననేని రాజేంధర్, కోశాధికారి సీగిరి అంజన్న, మాజీ సర్పంచ్ బొడ్డు గంగారాం, విడిసి సభ్యులు సాన లింగయ్య, గొడిసెల చిన్న నారాయణ, బాలపెల్లి లక్ష్మణ్, బొడ్డు రవి, మేసు వెంకట్‌రాజం, దూస మహేష్, నక్కలపేట సామల్ల నారాయణ, కస్తూరి శంకర్, విడిసి కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి, వైస్ చైర్మన్ పెద్దనవేని రాగన్న తదితరులు మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసారు.

## రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం సేకరించాలి

**- కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలి**

**- ధాన్యం తూకంలో ఎలాంటి మోసాలు చేయవద్దు - అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : రైతులు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేయాలని అందుకోసం కమిటీ సభ్యులు నాణ్యమైన ధాన్యం సేకరణ చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత అన్నారు. శనివారం జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ సెర్ప్ కేంద్రాన్ని ధాన్యం వివరాలు, నాణ్యత ప్రమాణాలు, పుస్తకాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించడం జరిగింది. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వ్యవసాయ శాఖ అధికారి పరిశీలించిన ధాన్యాన్ని తూకం వేయించాలని, రైతులు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు. కమిటీ సభ్యులు రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేయాలని అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఎస్. వినోద్, జిల్లా సెర్ప్ మార్కెటింగ్ అధికారి జెడి. మల్లేషం, ఎపియం వి. గంగాధర్, సిసి పి. గంగారం, కమిటీ సభ్యులు, రైతులు, సిబ్బంది ఉన్నారు.



## ప్రధాని మోడీ బహిరంగ సభకు తరలిన బిజెపి నాయకులు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ శనివారం రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్‌ని జాతికి అంకితం చేస్తున్న సందర్భంగా జగిత్యాల నియోజకవర్గ బిజెపి నాయకులు డా. శైలేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో రామగుండం బయలుదేరిన జగిత్యాల బిజెపి నాయకులు. ఈ సందర్భంగా బిజెపి జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్‌కుమార్ మాట్లాడుతూ దాదాపు 6338 కోట్లతో ఆర్ఎఫ్‌సిఎల్ పునరుద్ధరించి తెలంగాణ, ఇతర దక్షిణాది రాష్ట్రాల రైతుల పెట్టుబడిని తగ్గించి ఆదాయాన్ని రెట్టింపు చేయడం లక్ష్యంగా నరేంద్రమోడీ జాతికి అంకితం చేయబోతున్నారని, దీని ద్వారా తెలంగాణలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా అనుబంధ రంగాల్లో మెరుగైన అవకాశాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల అధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్‌కుమార్, బిజెవైయం జిల్లా అధ్యక్షులు దీటి వెంకటేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు తరాల మహేష్, బిజెవైయం జిల్లా ఉపాధ్యాక్షుడు ఉమేష్, జిల్లా ఆఫీస్ బేరర్ నలువాల అశోక్, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి లింగంపేట రాజన్న, జిల్లా కార్యదర్శి గంగరాజం, కోటగిరి వినయ్‌కుమార్, బండపల్లి రాజశేఖర్, కోడిపల్లి విష్ణుసాయి పాల్గొన్నారు.



# కొనుగోళ్ళను వేగవంతం చేయాలి

**- జాయింట్ కలెక్టర్ బిఎస్ లత**



**కొడిమ్యాల ప్రభాతవార్త:** వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ళను వేగవంతం చేయాలని జగిత్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ బిఎస్ లత అన్నారు. శనివారం రోజున కొడిమ్యాల మండలంలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అప్పారావుపేట్, చెప్యాల, కొడిమ్యాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన బస్తాలను వెంటనే లారీలలో లోడు చేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. అవసరం ఉన్నచోట ఎక్కువ హమాలీలను ఉపయోగించుకొని కొనుగోళ్ళను వేగవంతం చేయాలని అన్నారు. ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం తూకం జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జగిత్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వినోద్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మల్లేశం సార్, సీసీలు రాజు, మంగ కొనుగోలు కమిటీ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## టీచర్ల స్వీయ ధృవీకరణకు గడువు ముగిసింది



**సిరిసిల్ల, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతుల కోసం చోటు చేసుకుంటున్న అక్రమాలకు తప్పులు లేని జాబితా తయారీ కోసం రాష్ట్ర విద్యాశాఖ టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టం(టిఐఎస్) పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అన్ని విభాగాలలో పనిచేసే ఉపాధ్యాయుల వివరాలు నిక్షిప్తం చేయాల్సి ఉంటుంది. ప్రతిఒక్కరూ స్వయంగా సమగ్ర వివరాలను నివేదించడంతో పాటు స్వీయ ధృవీకరణ చేయాల్సి ఉంటుంది. తద్వారా రాష్ట్ర, జిల్లా అధికారులు ఆన్లైన్‌లో ఎవరెవరు ఎక్కడ పనిచేస్తున్నారు, సర్వీసు తదితర అంశాలను సులభంగా పరిశీలించే అవకాశం ఉంటుంది. జిల్లాలో సదరు ప్రక్రియ 100 శాతం పూర్తయింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సుమారుగా ఉపాధ్యాయులు 1200 మంది వరకు ఉంటారు. టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో 100 శాతం పూర్తి అయింది. ఇటీవల దసరా సెలవులు వచ్చిన కొంతమంది దీనిపై ఆసక్తి చూపించలేదు. అదనపు విద్యార్హతలను సైతం నమోదు చేయాలని నెల రోజులుగా అధికారులు చెప్పడంతో స్పందన వచ్చింది. టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టం పోర్టల్‌లో లాగిన్ అయ్యేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు కేటాయించిన (ఐడి) గుర్తింపు సంఖ్య, చరవాణి నంబర్ నమోదు చేస్తే ఓటిపి వస్తుంది, దాని ద్వారా పోర్టల్‌లోకి వెళ్లి విద్యార్హత ధృవీకరణ పత్రాలు సర్వీస్ రిజిస్టర్, ఆధార్ కార్డు, డిపార్మెంట్ టెస్టులు తదితరులకు సంబంధించిన 60 రకాల సమాచారాన్ని పొందుపరచాల్సి ఉంటుంది. తొలి మూడు విభాగాలలో వ్యక్తిగత సమాచారం, విద్యార్హతలు, సేవ వివరాలు నమోదు చేయాలి. నాలుగో విభాగంలో అవన్నీ వాస్తవమేనని ధృవీకరణ పత్రం సమర్పిస్తే విజయవంతమైనట్లు సమాచారం వస్తుంది.

**100 శాతం పూర్తి అయింది...:** ఉపాధ్యాయ వివరాలు ఆన్లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ దాదాపు పూర్తి కావచ్చింది. ఇది పారదర్శకతకు పదవి విరమణ, ఫించన్ వంటి వాటికి దోహదపడుతుంది. ఖాళీలు, కేటగిరి, సబ్జెక్టు తదితర అంశాలన్నీ పొందుపరిచి పాఠశాలలను బలోపేతం చేయడానికి అవకాశం ఉంటుంది అని జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్ తెలిపారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి

**గొల్లపల్లి,ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో ఏలేటి చుక్కరెడ్డి ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి మరణించిన కుటుంబాన్ని, అలాగే అదే గ్రామానికి చెందిన బుర్ర శ్రీనివాస్‌గౌడ్ ట్రాక్టర్ ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి శనివారం పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గొల్లపల్లి గ్రామ సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డి, సర్పంచ్‌లు చిర్ర గంగాధర్, రేవెళ్ల సత్యనారాయణగౌడ్, మాజీ సర్పంచ్ బుర్ర తిరుపతిగౌడ్, కాసారపు ప్రవీణ్‌గౌడ్, వుటుకూరి సురేంధర్‌రెడ్డి, శ్రీపతుల శంకరయ్య, నేరెళ్ల మహేష్, నరేష్, అశోక్ తదితరులు ఉన్నారు.

